## విలేకరులు కావలెను

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

Cell: 9247819181
8309605189



RNI:TGTEL/25/A1882

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA





హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల,వరంగల్,జగిత్యాల,సిద్దిపేట సోమవారం 28 జులై 2025 పేజీలు : 8 వేల : 5.00


# ఆకట్టుకుంటున్న సాలేగూడ వాటర్ ఫాల్స్



కాసిపేట : తెలంగాణలో ప్రకృతి అందాలకు కొదువే లేదు. అంతరంగ, పల్లగట్టు, కుంటాల, బొడకుండ, బోగత తదితర జలపాతాలు పర్యాటకులను ఎంతగానో ఆకర్షిస్తున్నాయి. వర్షకాలం వచ్చిందంటే ఈ ప్రాంతాలకు పర్యాటకుల తాకిడి మొదలవుతుంది. అదేతరహాలో మంచిర్యాల జిల్లాలోని కాసిపేట మండలం సాలేగూడ వాటర్ ఫాల్స్ అందాలు అదర్స్ అనిపిస్తున్నాయి. ప్రకృతి సిద్ధంగా ఏర్పడిన సాలేగూడ జలపాతం కురుస్తున్న వర్షాలకు పరవళ్లు తొక్కుతుంది. చుట్టూ కొండలు ఆహ్లాదకరమైన వాతావరణంతో పాటు ఆదివాసీ పల్లె దగ్గరలో ప్రకృతి సోయగాల నడుమ ఉన్న వాటర్ ఫాల్స్ ప్రకృతి ప్రియులను ఆకట్టుకుంటున్నాయి. పర్యాటకులు అక్కడి వచ్చి ప్రకృతిని ఆస్వాదిస్తున్నారు. కాసిపేట మండలం గట్రావ్ పల్లి పంచాయతీలోని సాలేగూడ గ్రామం నుంచి సుమారు 2 కిలో మీటర్ల దూరంలోని అటవీ ప్రాంతంలో ఈ వాటర్ ఫాల్స్ కనువిందు చేస్తున్నాయి.

# ఇకపై ఆ అవసరం లేకుండానే పింఛన్ డబ్బులు




తెలంగాణలో పెన్షన్లపై ఆధారపడి జీవిస్తున్నవారు చాలా మంది ఉన్నారు. వృద్ధులు, వికలాంగులు, ఒంటరి మహిళలకు పెన్షన్లు ఆసరాగా నిలుస్తున్నాయి. రాష్ట్రంలో సుమారు 44లక్షల మంది పెన్షన్లను అందుకుంటున్నారు. అయితే చాలా మంది పింఛన్ తీసుకునే సమయంలో పలు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఫింగర్ ప్రింట్స్ రాక చాలా మంది వృద్ధులు పెన్షన్స్ తీసుకోలేని పరిస్థితులు నెలకొంటున్నాయి. దీన్ని ఆసరాగా చేసుకుని పలుచోట్ల అవకతవకలు చోటుచేసుకున్న ఘటనలు లేకపోలేదు. ఈ సమస్యలపై ప్రత్యేక ఫోకస్ పెట్టిన ప్రభుత్వం.. కొత్త విధానానికి శ్రీకారం చుట్టింది. ఫేషియల్ రికగ్నిషన్ విధానాన్ని తీసుకొచ్చింది. చాలా మంది వృద్ధుల వేళ్ల రేఖలు పోవడం వల్ల ఫింగర్ ప్రింట్స్ సరిగ్గా రావడం లేదు. అందుకే ఫేషియల్ రికగ్నిషన్ విధానాన్ని అమలు చేయనుంది. తొలిదశలో పోస్టాఫీసుల్లో పెన్షన్లు తీసుకునే 23లక్షల మందికి దీన్ని అమలు చేయనున్నారు. బ్యాంకుల్లో పెన్షన్లు తీసుకుంటున్న 21 లక్షల మంది మాత్రమే పాత విధానంలోనే పింఛన్లు తీసుకోవాల్సి ఉంటుంది. ఫేషియల్ రికగ్నిషన్ విధానానికి సంబంధించి ప్రభుత్వం ఒక యాప్‌ను తెచ్చింది. పోస్ట్ మాస్టర్లు, పంచాయతీ సెక్రటరీలు, బిల్ కలెక్టర్లకు దీనిపై ట్రైనింగ్ కూడా ఇచ్చింది. అంతేకాకుండా పోస్ట్ మాస్టర్లకు కొత్త ఫోన్లను అందించనుంది.పోస్టాఫీస్‌లో పెన్షన్ తీసుకోవడానికి వెళ్లిన వారి ఫొటో తీసి.. ఆధార్‌తో చెక్ చేసి.. యాప్‌లో అప్‌లోడ్ చేస్తారు. ఆ తర్వాత వారికి పెన్షన్ అందించారు. ఎవరికైన ఫొటో తీయలేని పరిస్థితి ఉంటే బయోమెట్రిక్ ద్వారా పెన్షన్ ఇస్తారు. ఫొటో, బయోమెట్రిక్ రాని వారికి పంచాయతీ కార్యదర్శుల ఫింగర్ ప్రింట్‌తో డబ్బులు అందజేస్తారు.

# పోలీసులు చేయాల్సిన పని ఎందుకు చేయడం లేదు



- పోలీసులు రేవంత్‌రెడ్డికి కట్టు బానిసలుగా పనిచేస్తున్నారు
- కల్లకుంట్ల తారక రామారావు

హైదరాబాద్: తెలంగాణ పోలీసులపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్లకుంట్ల తారక రామారావు సంచలన వ్యాఖ్యలు చేశారు. పోలీసులు చేయాల్సిన పని ఎందుకు చేయడం లేదని ప్రశ్నించారు. ఇవాళ(శనివారం జులై26) హైదరాబాద్‌లో నిర్వహించిన బీఆర్ఎస్వీ సభలో కేటీఆర్ ప్రసంగించారు. ఎవరూ సోషల్ మీడియాలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోస్టులు పెడుతున్నారో కనుక్కోవడమే పోలీసుల పనిగా మారిందని విమర్శించారు. తెలంగాణలో పోలీసు వ్యవస్థ ఘోరంగా ఉందని ఆరోపించారు. పోలీసుల మెడకాయపైన తలకాయ ఉన్న పనే చేస్తున్నారా అని నిలదీశారు. పోలీసులు అన్నం తింటున్నారా? గడ్డి తింటున్నారా? అని ప్రశ్నించారు. తెలంగాణ పోలీసులు రేవంత్ రెడ్డి కట్టు బానిసలుగా పనిచేస్తున్నారని షాకింగ్ కామెంట్స్ చేశారు. అధికారం శాశ్వతం కాదని.. రేవంత్ బానిసలుగా పని చేస్తున్న ఒక్కో పోలీసు పేరు రాసి పెట్టుకోవాలని బీఆర్ఎస్ శ్రేణులకి పిలుపునిచ్చారు. కేసీఆర్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే అన్ని లెక్కలు వడ్డీతో సహా కలిపి చెల్లిస్తామని హెచ్చరించారు. బనకచర్ల ప్రాజెక్ట్ ఆపేదాక తాము పోరాటం చేస్తామని ఉద్ఘాటించారు మాజీ మంత్రి కేటీఆర్ తెలంగాణ నీటి వాట మనకి ఇచ్చిన తర్వాత ఎవరూ ఏ ప్రాజెక్ట్ కట్టుకున్నా మనకి అభ్యంతరం లేదని స్పష్టం చేశారు. ఎలాంటి పర్మిషన్ లేకుండా ప్రాజెక్ట్ కడుతామంటే ఎలా? అని ప్రశ్నించారు. పోస్ట్ కార్డు, ఆన్‌లైన్ పిటిషన్ ద్వారా మన డిమాండ్ తెలియ చేద్దామని అన్నారు. అన్ని ప్రభుత్వాలు ఫోన్ ట్యాపింగ్ చేస్తున్నాయని.. తాము కూడా ట్యాపింగ్ చేస్తున్నామని సీఎం రేవంత్‌రెడ్డి ఒప్పుకున్నారని గుర్తుచేశారు. అధికారులు ట్యాపింగ్ చేస్తే చేయొచ్చని రేవంత్‌రెడ్డి అన్నారని చెప్పారు. రేవంత్ ప్రభుత్వంలో ట్యాపింగ్ చేస్తే అధికారుల తప్పా? అని నిలదీశారు. కేసీఆర్ ప్రభుత్వంలో ట్యాపింగ్ చేస్తే కేసీఆర్, కేటీఆర్‌లది తప్పా? అని ప్రశ్నించారు. కేసీఆర్ నాట్ల సమయంలో రైతుబంధు ఇస్తే... రేవంత్‌రెడ్డి ఓట్లప్పుడు ఇస్తున్నారని విమర్శించారు. మనకి సోషల్ మీడియా సపోర్ట్ తప్పా.. ఏ మీడియా సపోర్ట్ లేదని చెప్పుకొచ్చారు. సోషల్ మీడియాలో మన తడాఖా చూపెట్టాలని మాజీ మంత్రి కేటీఆర్ సూచించారు.


# లీడర్ అంటే ఎవరో ఆకాశం నుంచి ఊడిపడరు




తెలంగాణ జాగృతి సంస్థ తెలంగాణలో చురుకైన నాయకత్వాన్ని తీర్చిదిద్దుతుందని, తెలంగాణలో కొత్త నాయకత్వాన్ని పెంపొందించాలనుకుంటున్నామని జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో హైదరాబాద్ లో “లీడర్” పేరిట నిర్వహించిన రాజకీయ శిక్షణ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కీలకోపన్యాసం చేశారు. కాలానుగుణంగా తెలంగాణ జాగృతి తన పంథాను మార్చుకుందని, ఎప్పుడు కూడా కొత్తగా, నవీనంగా ఉంటేనే సంస్థలు బ్రతుకుతాయని వివరించారు.సాంస్కృతిక నేపథ్యం లేకుండా ఏ జాతి కూడా మనుగడ సాధించలేదని, సాంస్కృతిక నేపథ్యం లేని జాతి పునాది లేకుండా కట్టిన బిల్డింగ్ లాంటిదని వివరించారు. తెలంగాణ జాతికి అద్భుతమైన సాంస్కృతిక నేపథ్యం ఉందని తెలిపిన ఎమ్మెల్సీ కవిత దాన్ని పరిరక్షించడమే మన ఆలోచనగా తెలంగాణ జాగృతి పని చేస్తూ వచ్చిందని స్పష్టం చేశారు. గత 19 ఏళ్లలో మన భాష, యాస, కట్టు, బొట్టు, బతుకమ్మ, బోనం వంటి వాటి గురించి కొట్లాడిందని, తెలంగాణ ఉద్యమకాలంలో యాసను అవహేళన చేసిన ఒక వ్యక్తికి నంది అవార్డును ఇవ్వాన్ని నిరసించిన ఒకే ఒక సంస్థ తెలంగాణ జాగృతి అని, తెలంగాణకు వ్యతిరేకంగా ఉన్న ఆంధ్రా సినిమాలను అడ్డుకోవాలని పిలుపునిచ్చిన ఏకైక సంస్థ తెలంగాణ జాగృతి అని వివరించారు. నమ్మిన సిద్దాంతం కోసం ఎంత పెద్ద వ్యక్తులైనా సరై, ఎంత పెద్ద మాధ్యమమైనా ఎదురొడ్డి నిలిచిన సంస్థ తెలంగాణ జాగృతి అని తేల్చిచెప్పారు. తెలంగాణ రాకముందు రాష్ట్రం కోసం కొట్లాడాము. వచ్చిన తర్వాత ప్రజల అభివృద్ధి కోసం పనిచేశామని, యువతలో నైపుణ్యాభివృద్ధి కోసం స్కిల్ డెవలప్ మెంట్ కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. తెలంగాణకు నష్టం జరుగుతుంటే తెలంగాణ జాగృతి ఊరుకోబోదని, తెలంగాణకు నష్టం చేసే బనకచర్ల ప్రాజెక్టును తెలంగాణ జాగృతి ఆపి తీరుతుందని ఎమ్మెల్సీ కవిత స్పష్టం చేశారు.


మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి
EPAPER.MANAVAARTHA.NET
MANA VAARTHA


# వీర్యం నిల్వ చేసిన డాక్టర్ అరెస్ట్



- దంపతులకు ఇతరుల వీర్య కణాలతో సంతానం కలిగించిన టెస్ట్ ట్యూబ్ బేబీ సెంటర్ డాక్టర్
- దంపతుల ఫిర్యాదుతో రంగంలోకి దిగిన పోలీసులు
- సరోగసి కోసం పెద్ద ఎత్తున వీర్యం నిల్వ చేసినట్లు గుర్తించిన పోలీసులు

సికింద్రాబాద్‌లోని ఓ టెస్ట్ ట్యూబ్ బేబీ సెంటర్‌లో అక్రమాలు వెలుగు చూశాయి. శనివారం పోలీసుల నిర్వహించిన తనిఖీలో ఈ విషయం బయటపడింది. ఒక మహిళ తన భర్త వీర్య కణాల ద్వారా సంతానం పొందాలనే ఆశతో టెస్ట్ ట్యూబ్ బేబీ సెంటర్‌ను ఆశ్రయించింది. అయితే, వైద్యులు వేరే వ్యక్తి వీర్యకణాలతో ఆమెకు గర్భం కలిగించారు. అనుమానం వచ్చిన దంపతులు డీఎన్ఏ పరీక్ష చేయుంచగా, అది వేరే వ్యక్తి డీఎన్ఏగా తేలింది. దీంతో వారు పోలీసులను ఆశ్రయించారు. దీనిపై స్పందించిన పోలీసులు శనివారం ఆ టెస్ట్ ట్యూబ్ బేబీ సెంటర్‌లో విస్తృతంగా తనిఖీలు నిర్వహించి, డాక్టర్‌ను అదుపులోకి తీసుకున్నారు. సరోగసి కోసం పెద్ద ఎత్తున వీర్యాన్ని నిల్వ ఉంచినట్లు పోలీసులు గుర్తించారు. వీర్య సేకరణలో అక్రమ పద్ధతులు అవలంబిస్తున్నట్లు పోలీసుల విచారణలో తేలింది. డాక్టర్‌తో పాటు ఆ సెంటర్‌లో పనిచేస్తున్న మరో ఏడుగురిని కూడా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

## మానకొండూర్, చొప్పదండి నియోజకవర్గ ఎమ్మెల్యేలను కలిసిన దేవస్థాన ఛైర్మన్ ఇంగిలే రామారావు..



**జమ్మికుంట, జులై 27( మన వార్త ప్రతినిధి):** కరీంనగర్ లో డిసిసి అధ్యక్షులు మానకొండూరు శాసనసభ్యులు కవ్వంపెల్లి సత్యనారాయణ ను మరియు చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం ను ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో మర్యాదపూర్వకంగా కలిసి శాలువా తో సన్మానం చేసి ఇల్లంతకుంట శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం యొక్క మెమొంటో, స్వామివారి ముత్యాల తలంబ్రాలు దేవస్థాన ఛైర్మన్ ఇంగిలే రామారావు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సలీం, లాల్ హుజురాబాద్ యూత్ కాంగ్రెస్ నాయకులు ఉమ్మడి సందీప్ తదితరులుహాపాల్గొన్నారు.

## కూతురు ఇంటికి వెలుతున్నానని వెళ్లి తిరిగి రాలేదు



**జహీరాబాద్, జులై 27 (మన వార్త):** తన తండ్రి బసంత్ పూర్ ఎల్లారెడ్డి (70) తండ్రి పెంటారెడ్డి కూతురు ఇంటికి వెళుతున్నానని చెప్పి వెళ్లి తిరిగి ఇంటికి రాలేదని బసంత్ పూర్ రాజా రెడ్డి పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేసినట్లు జహీరాబాద్ గ్రామీణ ఎస్ఐ యం కాశీనాథ్ పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు. జహీరాబాద్ పురపాలక సంఘం పరిది రంజోల్ నివాసి ఎల్లారెడ్డి ఈ నెల 25 న ఉదయం తన కూతురు ఇంటికి వెలుతున్నానని ఇంట్లో చెప్పి వెళ్ళాడు. కూతురు ఇంటికి కూడా వెళ్లలేదని సమాచారం తెలిసి, బంధువుల, మిత్రుల వద్ద వెతికారు. జాడ తెలియక పోవడంతో తన తండ్రి మిస్సింగ్ అయినట్లు రాజారెడ్డి పిర్యాదు చేశారు. ఇట్టి విషయమై మిస్సింగ్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లుహాఎస్ఐహాతెలిపారు.

## స్థానిక సంస్థల ఎన్నికలలో బీజేపీ సత్తా చాటాలి...



**పెబ్బేరు.జూలై27 (మన వార్త ప్రతినిధి)** రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలే తమ తొలి లక్ష్యమని బీజేపీ తెలంగాణ శాఖ నూతన అధ్యక్షుడు రాంచందర్‌రావు అన్నారు.వచ్చే శాసనసభ ఎన్నికల్లో అధికార పీఠాన్ని కైవసం చేసుకోవడమే అంతిమ లక్ష్యమని తెలిపారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా పర్యటనలో భాగంగా ఆదివారం పెబ్బేరు పట్టణానికి చేరుకున్నారు. నూతన అధ్యక్షులుగా ఎన్నికైన సందర్భంగా మొట్టమొదటిసారిగా పెబ్బేరు పట్టణానికి విచ్చేసినందుకు పెబ్బేరు మండల బిజెపి శ్రేణులు బైక్ ర్యాలీ నిర్వహించి స్వాగతం పలికారు.ముందుగా సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.తదనంతరం ఆయన మాట్లాడుతూ...బీజేపీ సిద్ధాంతాలు, మోదీ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలలోకి తీసుకెళ్లాలని చెప్పారు.తెలంగాణలో తమ ప్రధాన ప్రత్యర్థి కాంగ్రెసేనని తేల్చిచెప్పారు.బీఆర్ఎస్ తమకు ఏ దశలోనూ పోటీ కాదన్నారు.పార్టీలో సీనియర్ నాయకుల సలహాలు, సూచనలతో కలిసికట్టుగా ముందుకు వెళ్తానని తెలిపారు.పార్టీ కేంద్ర నాయకత్వం తనకు అప్పగించిన బాధ్యతలను సమర్థంగా నిర్వహించి,వారి నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని ధీమా వ్యక్తం చేశారు.స్థానిక సంస్థల ఎన్నికలలో బీజేపీ సత్తా చాటాలని, కాంగ్రెస్ ప్రభుత్వం యొక్క వైఫల్యాలను ప్రజలలో ఎండగట్టాలని పిలుపునిచ్చారు.రాబోయేది బీజేపీ ప్రభుత్వమేనని కార్యకర్తలు అకుంఠిత దీక్షతో పనిచేయాలని,కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలలోకి తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీ ఛైర్మన్ లోకనాథ్ రెడ్డి, నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఇంచార్జీ భరత్,బిజెపి స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ పురుషోత్తం రెడ్డి,వేమారెడ్డి, బిజెపి మండల రూరల్ అధ్యక్షులు నాగరాజ్ యాదవ్,శ్రీరంగాపురం బిజెపి మండల అధ్యక్షులు విష్ణువర్ధన్,క్రాంతి,భగవంతు యాదవ్.వెంకట్రామిరెడ్డి,శ్రీనివాస్ గౌడ్,రంగ గౌడ్,ఆంజనేయులు,రామకృష్ణ,అరవింద్,శివ,కార్తీక్ తదితరులుహాపాల్గొన్నారు

## శ్రీ చైతన్య హై స్కూల్స్ లో ఉచిత వైద్య శిబిరం..




**జమ్మికుంట, జులై 27( మన వార్త ప్రతినిధి):** హుజూరాబాద్ పట్టణంలోని శ్రీ చైతన్య హై స్కూల్స్ లో విజేత చిల్డ్రన్స్ హాస్పిటల్ వారి సహకారంతో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు.శ్రీ చైతన్య హై స్కూల్ హుజురాబాద్ బ్రాంచి ఏ బీ ఎం మధుసూదన్ రెడ్డి, ప్రిన్సిపల్ మాట్ల సందీప్ కుమార్ డీన్ శ్రీనివాస్ మరియు ఏ ఓ శ్రీకాంత్ తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలకి పిల్లల వైద్య నిపుణులు గాధం రవివర్మ ఎం.డి. పెడియాట్రిక్స్ పిల్లలను పరీక్షించి, సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా సమస్యల ఆధారంగా పిల్లలకు ఉచిత మందులు అందించారు. అలాగే కంటి పరీక్షలు, రక్త నమూనాలు సేకరించి బ్లడ్ గ్రూప్ తెలియజేశారు. ఈ సందర్భంగా పిల్లల వైద్య నిపుణులు మాట్లాడుతూ విద్యార్థులు బలమైన ఆహారం తీసుకోవాలని, పిల్లలకు సెల్ ఫోన్ ని దూరంగా ఉంచాలని, అలాగే చిన్న సమస్యలకు సైతం సొంత వైద్యం చేయకుండా డాక్టర్ గారిని సంప్రదించాలని విద్యార్థుల తల్లిదండ్రులకు తెలియజేసారు. తదనంతరం శ్రీ చైతన్య హై స్కూల్ హుజురాబాద్ సిబ్బంది మాట్లాడుతూ పిల్లలు సరైన ఆహారం తీసుకుంటే ఎదుగుదల బాగుంటుంది అని, ఎలాంటి ఆరోగ్య సమస్యలు ఉండవని, అలాంటప్పుడే విద్యార్థుల హాజరు శాతం కూడా ఎక్కువ నమోదు అయ్యే అవకాశం ఉందని, అప్పుడే చక్కగా నేర్చుకుంటారని తెలియజేశారు. తదనంతరం హాస్పిటల్ మేనేజ్మెంట్ ఎల్క దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు మరిన్ని విద్యాసంస్థల్లో నిర్వహించి చిన్నపిల్లలకి తెలియకుండా వచ్చేటువంటి కంటి చూపు సమస్యలు, పోషకాహార లోపం మరియు ఇతర వైద్య సమస్యలు గుర్తించి పిల్లలు ఆరోగ్యంగా ఉండాలనే ఆశయంతో ముందుకు వెళ్తున్నాము అని వివరించారు. ఇంతటి గొప్ప కార్యక్రమాన్ని నిర్వహించిన డాక్టర్ రవివర్మ, అలాగే హాస్పిటల్ యాజమాన్యాన్ని స్కూల్ పెద్దలు అభినందించారు. ఈ కార్యక్రమంలో విజేత చిల్డ్రన్స్ హాస్పిటల్ హుజురాబాద్ నిర్వాహకులు ఎల్క దేవేందర్ రెడ్డి, ఎడవెల్లి విష్ణువర్ధన్ రెడ్డి, హాస్పిటల్ సిబ్బంది మరియు మహాలక్ష్మి ఐ కేర్ నేత్ర వైద్యులు నల్ల కేసరినందన్ తదితరులుహాపాల్గొన్నారు.

## ఉప్పల్ ఆర్ఓబి పనులను పరిశీలించిన బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి



**కమలాపూర్ జులై 27(మన వార్త ప్రతినిధి ఏలిమి రాజు)** కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ సూచన మేరకు ఉప్పల్ ఆర్ఓబి నిర్మాణ పనులను ఆదివారం రోజున స్థానిక బిజెపి శ్రేణులతో కలిసి గంగాడి కృష్ణారెడ్డి పరిశీలించారు. రైల్వే అధికారులతో గంగాడి కృష్ణారెడ్డి ఆర్ఓబి నిర్మాణ పనులు ఎప్పటిలోగా పూర్తి చేస్తారనే విషయంపై ఆరా తీశారు. ఈ సందర్భంగా గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ చొరవతో ఏళ్ల తరబడి పెండింగ్ లో ఉన్న ఉప్పల్ ఆర్వోబీ పనులకు మోక్షం కలిగిందన్నారు. ఆర్వోబీ పనుల్లో కీలక ఘట్టమైన గడ్డర్ల బిగింపు పనులను రైల్వే శాఖ అధికారులు కొద్దిసేపటి క్రితం పూర్తి చేశారని తెలిపారు. ప్రస్తుతం ఆర్ఓబి నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయని , సెప్టెంబర్ లోపు ఆర్వోబీని ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని రైల్వే శాఖ అధికారులు తెలియజేశారని గంగాడి కృష్ణారెడ్డి ఈ సందర్భంగా చెప్పారు. ఈ కార్యక్రమం లో వారి వెంట జిల్లా నాయకులు ఆకుల రాజేందర్ మండల అధ్యక్షులు ర్యాకం శ్రీనివాస్ మాజీ అధ్యక్షుడు కట్కూరి అశోక్ రెడ్డి ప్రధాన కార్యదర్శి భూపతి ప్రవీణ్ జిల్లా అధికార ప్రతినిధి తుమ్మ శోభన్ బాబు మండల నాయకులు భోగి భిక్షపతి భోగి వంశీ రావుల ఆకాష్ చిట్టి సుందరయ్య ర్యాకం సుధాకర్ ఐకెపి రవి మొగిలి తూర్పటి రాజు తదితరులుహాపాల్గొన్నారు.

## బాలయ్య నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ కి వినతిపత్రం అందజేత



**కుత్బుల్లాపూర్, జూలై 27,(మన వార్త ప్రతినిధి రాజు)** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని గాజులరామారంలో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ కి గాజులరామారం, బాలయ్య నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు కలిసి వినతిపత్రం అందజేశారు. బాలయ్య నగర్ లో కొన్ని సంవత్సరాల నుండి నెలకొన్న డ్రైనేజీ, రోడ్ల సమస్యలను పరిష్కరించాలని అసోసియేషన్ సభ్యులు మాజీ ఎమ్మెల్యేని కోరడం జరిగింది..అనంతరం కూన శ్రీశైలం గౌడ్ సానుకూలంగా స్పందించి బాలయ్య నగర్ రోడ్డు, డ్రైనేజీ సమస్యలను పై అధికారుల దృష్టికి తీసుకెళ్ళి సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గంగారం, ప్రేమ్ కుమార్, బాలాజీ, రవి, వెంకట్, నాగరాజు, శ్రీకాంత్, సిహెచ్ మల్లేష్, రాజు, బాబురావు తదితరులుహాపాల్గొన్నారు.

## కీసరగుట్టలో హరితహారం 8.0 ఎడిషన్ లోగో ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి





**కీసర జూలై 27 (మన వార్త ప్రతినిధి)** మేడ్చల్ జిల్లా కీసర మండల కేంద్రంలోని కీసర గుట్ట లో హరితహారం 8.0 ఎడిషన్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో భాగంగా మాజీ రాజ్యసభ సభ్యులు సంతోష్ రావు తో కలిసి హరితహారం 8.0 లోగో ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ రాజ్యసభ సభ్యులు సంతోష్ రావు మాట్లాడుతూ తెలంగాణలో పెద్ద పుణ్యక్షేత్రమైన కీసరగుట్ట లో కొలువైన శ్రీ భవాని రామలింగేశ్వర స్వామి వారిని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందని స్వామివారి ఆశీస్సులు ప్రజలందరికీ ఎల్లప్పుడూ ఉండాలని కోరుకుంటున్నానని అన్నారు. అనంతరం హరితహారం కార్యక్రమంలో ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి తో కలిసి మొక్కలు నాటడం జరిగింది,ఈ సందర్భంగా చామకూర మల్లారెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ కూడా తమకు వీలైనన్ని మొక్కలు నాటుతూ పర్యావరణాన్ని కాపాడుతూ కాలుష్యాన్ని నియంత్రిస్తూ సాధ్యమైనంతగా కాలుష్యం లేని వాతావరణాన్ని పెంపొందించాలనిహాఅన్నారు.

## రాజన్న కోడెల సంరక్షణ పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి, కలెక్టర్ సందీప్ కుమార్



**-85 జతల కోడెల పంపిణీ, వన మహోత్సవంలో కొబ్బరి మొక్కలు నాటిన జిల్లా కలెక్టర్...**

**వేములవాడ , జూలై 27 (మన వార్త ప్రతినిధి నందు రావు)** వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయానికి సంబంధించిన తిప్పాపూర్ గోశాల నుంచి రైతులు తీసుకున్న కోడల సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సూచించారు వేములవాడ పరిధిలోని తిప్పాపూర్ లో ఉన్న వేములవాడ శ్రీ రాజ రాజేశ్వర స్వామి ఆలయానికి సంబంధించిన గోశాలలోని 85 జతల కోడెలను 170 జీవాలను అర్హులైన రైతులకు ఆదివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. గోశాల నుంచి పంపిణీ చేసే కోడెలను కేవలం వ్యవసాయ అవసరాలకు మాత్రమే ఉపయోగించాలని స్పష్టం చేశారు. వాటిని పక్కదారి పట్టిస్తే కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. కోడెల సంరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, వ్యవసాయ విస్తరణ అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూ కోడెల స్థితిగతులపై ఆరా తీస్తారని తెలిపారు. కోడెలను పొందిన రైతులు వాటి సంరక్షణ బాధ్యతను పక్కాగా చూడాలని సూచించారు. వాటిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి సంరక్షించాలని కలెక్టర్ పేర్కొన్నారు. వన మహోత్సవంలో భాగంగా.వన మహోత్సవంలో భాగంగా గోశాల ఆవరణలోని రోడ్డు వెంట కొబ్బరి మొక్కలను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, అధికారులతో కలిసి నాటారు. అనంతరం గోశాలలో పరిశీలించి.. అధికారులకు పలు సలహాలు సూచనలు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాజ రాజేశ్వర స్వామి ఆలయ ఇంచార్జి ఈఓ రాధాభాయి, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి రవీందర్ రెడ్డి, వ్యవసాయ శాఖ అధికారి అఫ్జల్ బేగం, తదితరులుహాఉన్నారు.

## కాలనీలలోని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా : నాగారం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముప్పు శ్రీనివాస్ రెడ్డి





**కీసర జూలై 27 (మన వార్త ప్రతినిధి)** నాగారం మున్సిపాలిటీకి చెందిన టీపీఎస్ కృష్ణానగర్ అసోసియేషన్ సభ్యుల మరియు హెవెన్ డౌన్ కాలనీ అసోసియేషన్ సభ్యుల పిలుపు మేరకు రెండు కాలనీలు సందర్శించి కాలనీలలో ఉన్న సమస్యలపై చర్చించిన నాగారం మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాసరెడ్డి మరియు మాజీ వైస్ ఛైర్మన్ బండారి మల్లేష్ యాదవ్. ఈ సందర్భంగా ముప్పు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ తమ కాలనీలో ఉన్న అన్ని సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరిస్తానని కాలనీ వాసులకు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో గోధుమ కుంట ఎక్స్ ఎంపీటీసీ కిరణ్ జ్యోతి ప్రవీణ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వంగేటి పర్వత రెడ్డి, గోధుమగుంట మాజీ వార్డు సభ్యులు చీర శేఖర్, టీవీఎస్ కృష్ణ నగర్ కాలనీ అధ్యక్షులు సంతోష్ రెడ్డ, హెవెన్ డౌన్ కాలనీ అధ్యక్షులు బండారి రమేష్, ఈరయ్య, రెండు కాలనీలా అసోసియేషన్ సభ్యులు కాలనీవాసులు పాల్గొనడంహాజరిగింది.

## చిన్ననాటి స్నేహితుడికి స్నేహితులు సహాయం..



**-స్నేహితుడి కూతురి పేరిట డిపాజిట్...**

**జమ్మికుంట, జులై 27(మన వార్త ప్రతినిధి):** తమతోపాటు చిన్నప్పటినుండి కలిసి మెలిసి ఉన్న స్నేహితుడు నిజజీవితంలో భార్యను కోల్పోయి ఆ కుటుంబానికి స్నేహితులందరూ మేమున్నామంటూ ఆపన్న హస్తము అందజేశారు.జమ్మికుంట మండలంలోని కోరపల్లి ప్రభుత్వ పాఠశాలలో 1996-97 విద్యా సంవత్సరంలో విద్య నేర్చుకున్న చిన్ననాటి స్నేహితులందరూ కలిసి అదే పాఠశాలలో విద్యనభ్యసించిన స్నేహితుడికి అండగా నిలిచారు. ముత్యాల అశోక్ అతని భార్య ముత్యాల అనిత అనారోగ్యంతో ఇటీవల కాలంలో మృతి చెందింది. వారికి కూతురు ముత్యం మాన్య ఉంది. ముత్యాల అశోక్ కు అండగా తనతోపాటు చదువుకున్న తోటి విద్యార్థులు అందరూ కలిసి 20వేల 116 రూపాయలను అశోక్ కూతురైన మాన్య పేరిట సుకన్యా పథకం కింద డిపాజిట్ చేశారు. ఈ పత్రాలను జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండలం నాగుర్లపల్లి గ్రామంలో ఉంటున్న మిత్రుడికి అందజేశారు. ఈ కార్యక్రమంలో సందీప్ కుమార్ శ్రీనివాస్ రెడ్డి, వెంకటేష్, రాంబాబు, తిరుపతి, శ్రీనివాసరావు ,సదానందం రాజు ,తదితరులుహాపాల్గొన్నారు.

## నిరుపేదలకు భరోసా కల్పించిన కాంగ్రెస్ ప్రభుత్వం మరియు పాలనా అధికారులు



**గంభీరావుపేట. జూలై 27 మన వార్త ప్రతినిధి....** గంబీరావుపేట మండల కేంద్రంతోపాటు వివిధ గ్రామాలలో మండల తహసిల్దార్ మారుతి రెడ్డి మరియు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు యండి హమీద్ నేరుగా పర్యవేక్షించారు గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు పెంకుటిల్లు ఏవైతే కూలిపోయి నేలమట్టం అయినటువంటి ఇండ్లను పరిశీలించి వారికి తక్షణ సాయం అందించారు , ఈ సందర్భంగా హమీద్ మాట్లాడుతు ఇండ్లు కూలిపోయిన నిరుపేదల పరిస్థితులు చూసి నిన్న సాయంత్రం రాజన్న సిరిసిల్ల జిల్లా పాలానా అధికారి సందీప్ కుమార్ ఝ గరి దృష్టికి చరవాణి ద్వారా తీసుకువెళ్లడం జరిగిందన్నారు మానవత్వ విలువలు కలిగినటువంటి కలక్టర్ సందీప్ కుమార్ గారు వెంటనే స్పందించి ఆదివారం ప్రభుత్వ అధికారులకు సెలవు ఉన్నప్పటికి కూడా తహసిల్దారు మారుతి రెడ్డి సార్ ని ఈరోజు పంపించడం జరిగింది వాస్తవానికి ఈరోజు మారుతి సార్ కూడా చాలా బిజీగా ఉన్నప్పటికీ పేద ప్రజల జీవన విధానాన్ని దృష్టిలో పెట్టుకొని వారికి మనోధర్యం కల్పించారని అన్నారు,రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో వెనువెంటనే సహాయక చర్యలు చేపట్టాడం పట్లా ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని ఆయన అన్నారు,గత ప్రభుత్వాలు ఇలాంటివి ఏవి పట్టించుకొలేదన్నారు,ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు పాపగారి రాజు గౌడ్, ఎయంసి డైరెక్టర్ ఏడబొయిన ప్రభాకర్ ఇందిరమ్మ కమిటీ మెంబర్ లక్కం నాంపల్లి పార్టీ సోషల్ మీడియా శనిగరపు శంకర్, యువ నాయకులు దేశెట్టి రాజశేఖర్, లక్కం బాబు, యుండి యదుల్, రాజ్ కుమార్, మరియు తదితరులుహాపాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి నాగార్జున డైరీ ఆర్థిక సహాయం



**శంకరపట్నం:జులై27(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)** శంకరపట్నం మండలం వంకాయగూడెం గ్రామానికి చెందిన మూల రాకేష్ గౌడ్ ఇటీవల అకాల మరణం చెందగా బాధిత కుటుంబానికి ఆదివారం నాగార్జున డైరీ సీఈవో ప్రసాద్,డైరీ ఏజీఎం సుధాకర్ బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ. 1 లక్ష రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,,నాగార్జున డైరీలో ట్రాన్స్పోర్టర్ గా పనిచేసిన రాకేష్ ఆత్మ శాంతి చేకూరాలని కోరారు. వారి కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్లాంట్ మేనేజర్ శ్రీనివాస్, సంతోష్,రాహుల్,సూపర్వైజర్లు నరేష్,స్వామి తదితరులుహాౌఉన్నారు.

## డాక్టరేట్ రాచాల ఇవ్వటం హర్షణీయం..



**దేవరకద్ర,జులై27(మన వార్త ప్రతినిధి)** బీసీ పొలిటికల్ జెఏసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ కు హెచ్ఎస్సీ యూనివర్సిటీ వారు డాక్టరేట్ ప్రధానం చేయడంపై జెఏసి మదనాపూర్ మండల అధ్యక్షుడు మహేందర్ నాయుడు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా వివిధ రంగాల్లో విశిష్ట సేవలందించిన పలువురు ప్రముఖులకు ఈ గౌరవ డాక్టరేట్లను ప్రధానం చేయగా, తెలంగాణ రాష్ట్రం నుంచి రాచాల యుగంధర్ గౌడ్ సామాజిక సేవ విభాగంలో ఎంపిక కావడం, వనపర్తి జిల్లాతో పాటు రాష్ట్రానికే గర్వకారణమన్నారు. మున్ముందు ఇంకా ఎన్నో గొప్ప కార్యక్రమాలు చేసే ఉన్నత స్థానానికి చేరుకోవాలనిహాఆకాంక్షించారు.

## డబుల్ బెడ్ రూమ్ ఇళ్లకు ప్రొసిడింగ్ ఇవ్వండి..



**-ఎమ్మెల్యేను కలిసిన కందికట్కూర్ లబ్ధిదారులు...**

**ఇల్లంతకుంట జూలై 27 (మన వార్త ప్రతినిధి):** మానకొండూరు నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణను ఆదివారం క్యాంప్ ఆఫీస్ లో కందికట్కూర్ గ్రామానికి చెందిన డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో మంజూరైన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు ఇప్పటివరకు ప్రొసిడింగ్ కాపీలు ఇవ్వలేదని,వాటిని త్వరగా పంపిణీ చేయాలని ఎమ్మెల్యేను కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రమణ రెడ్డి,మాజీ ఎంపీటీసీ కిషోర్ గౌడ్,మాజీ సర్పంచ్ అనిత తిరుపతి,రంగు రజిని,మహేష్,వెంకటేష్,కృష్ణ తదితరులుహాపాల్గొన్నారు.

## రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణ స్థలాన్ని పరిశీలించిన మెదక్ ఎంపీ రఘునందన్ రావు...



**చేగుంట జూలై 27 (మన వార్త ప్రతినిధి నరేందర్)** చేగుంట మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ సమీపంలో మెదక్ చేగుంట రహదారిపై రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణ స్థలాన్ని మెదక్ ఎంపీ రఘునందన్ రావు పరిశీలించారు చేగుంట మండల కేంద్రంలో రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం 45 కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేసిన విషయం అందరికి తెలిసిందే, ఆగస్టు రెండో తేదీన భూమి పూజ చేసేందుకు రైల్వే మంత్రి హాజరుకానున్నట్లు ఆయన సూచించారు, భూమి పూజ జరగనున్న నేపథ్యంలో రైల్వే గేట్ వద్ద స్థలాన్ని రైల్వే అధికారులు ఆర్ అండ్ బి అధికారులు పార్టీ కార్యకర్తలతో కలిసి ఆయన స్థలాన్ని పరిశీలించి పలు విషయాలను అడిగి తెలుసుకున్నారు, బ్రిడ్జి కి సంబంధించిన మ్యాప్ ను ఆయన పరిశీలించారు బ్రిడ్జి నిర్మాణ పనులు మొదలుపెట్టి త్వరగా రాకారపోగలకు ప్రజలకు అందుబాటులోకి తేవాలని ఆయన అధికారులు సూచించారు, ప్రజల రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఆయన పోలీస్ అధికారులకు సూచించారు, మెదక్ నుండి హైదరాబాద్ వెళ్లే వాహనాలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో రైల్వే అధికారులు సిపిఎం సాంబశివుడు, ఏ ఈ నతనియాలు, సర్దార్ సింగ్, ఏఈ విజయ సారథి, బిజెపి మండల అధ్యక్షులు ఎల్లారెడ్డి, ఓ బి సి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కరణం గణేష్ రవికుమార్, బిజెపి మాజీ మండల అధ్యక్షులు చింతల భూపాల్, దుబ్బాక నియోజకవర్గం కోకన్వీనర్ చిలకమర్రి గోవిందు, మాజీ సర్పంచులు బాలచందర్, నాగభూషణం, ప్రవళిక బిక్షపతి, మాజీ ఎంపీపీ కర్నే పాండు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గడ్డమీది సుజాత, మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు లావణ్య, పట్టణ అధ్యక్షుడు సాయి, జనరల్ సెక్రెటరీ సంతోష్ రెడ్డి, తదితరులుహాపాల్గొన్నారు

## నేడు భవన కార్మికుల మహాసభకు తరలిరావాలి..




**-భవన కార్మిక జిల్లా అధ్యక్షుడు పందుగ శంకర్...**

**ఇల్లంతకుంట జూలై 27 (మన వార్త ప్రతినిధి):** భవన నిర్మాణ రంగ కార్మికుల హక్కుల కోసం సిద్ధిపేటలో నేడు,జులై 28న జరగబోయే భవన కార్మికుల మహాసభకు సిరిసిల్ల జిల్లా భవన కార్మిక సంఘ అధ్యక్షుడు పందుగ శంకర్ భారీ ఎత్తున తరలిరావాలని విజ్ఞప్తి చేశారు. పందుగ శంకర్ మాట్లాడుతూ,ప్రతి మండలం,ప్రతి గ్రామం నుండి ప్రతి ఒక్క కార్మికుడు తప్పకుండా సభకు హాజరై తమ సమస్యలను వినిపించాలి అని తెలియజేశారు. ముఖ్యంగా 55 ఏళ్ల వయస్సులో పెన్షన్ అందించడం,సాధారణ మరణాలపై 2. లక్షల రూపాయల ఆర్థిక సాయం కల్పించాలని డిమాండ్ చేస్తూ,కార్మికుల కార్డులను పరిశుభ్రంగా నిర్వహించాలన్న విషయాలను కార్మిక మంత్రికి వినిపిస్తాం,అని తెలిపారు. ఈ మహాసభ విజయవంతం కావడానికి జిల్లా వ్యాప్తంగా భవన నిర్మాణ పనులను తాత్కాలికంగా నిలిపివేసి,సమష్టిగా సభకు తరలిరావాలనిహాపిలుపునిచ్చారు.

## భూభారతి దరఖాస్తులను పరిష్కారానికి చర్యలు చేపట్టాలి



**-హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎ.వెంకట్ రెడ్డి...**

**హనుమకొండ జూలై 27(మనవార్త ప్రతినిధి):** భూభారతి దరఖాస్తులను ఆన్లైన్ చేసిన తర్వాత త్వరగా పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎ.వెంకట్ రెడ్డి అన్నారు. ఆదివారం హసన్ పర్తి తహసిల్దార్ కార్యాలయంలో భూభారతి దరఖాస్తుల ఆన్లైన్ ప్రక్రియను అదనపు కలెక్టర్ పరిశీలించారు. ఇప్పటివరకు ఆన్లైన్ చేసిన భూభారతి దరఖాస్తులను గురించి స్థానిక తహసిల్దార్ చల్లా ప్రసాద్ ను అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ భూభారతి దరఖాస్తులు ఆన్లైన్ పూర్తయిన వెంటనే సంబంధిత రైతులకు నోటీసులు అందించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా తహసిల్దార్ చల్లా ప్రసాద్,నాయబ్ తహసిల్దార్ రహీం పాషా,ఇతర అధికారులు పాల్గొన్నారు. గురుకుల విద్యాలయం సందర్శన హసన్పర్తి ఎర్రగట్టు గుట్ట సమీపంలోని తెలంగాణ రాష్ట్ర బాలికల గురుకుల పాఠశాలను అదనపు కలెక్టర్ సందర్శించారు. పలు తరగతి గదులను పరిశీలించి విద్యార్థినులతో మాట్లాడారు. వంటగదిని తనిఖీ చేసి విద్యార్థినులకు వండుతున్న భోజన పదార్థాలను పరిశీలించారు. స్టోర్ రూమ్ లోని బియ్యం తదితర వస్తువులను తనిఖీ చేశారు. పరీక్షా కేంద్రం సందర్శనహనుమకొండలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహిస్తున్న గ్రామ పాలన అధికారులు,లైసెన్సుడ్ సర్వేయర్ల పరీక్షను అదనపు కలెక్టర్ పరిశీలించారు. ఈ కేంద్రంలో పరీక్ష జరుగుతున్న తీరును పరిశీలించి వాటి వివరాలను అధికారులను అదనపు కలెక్టర్ అడిగిహాతెలుసుకున్నారు.

## కెమిస్ట్ యూనియన్ మండల అధ్యక్షులుగా మొగిలిపాలెం శ్రీనివాస్



**కొడిమ్యాల :జులై 27 మన వార్త ప్రతినిధి శ్రీనివాస్** కొడిమ్యాల మండల కెమిస్ట్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ నూతన అధ్యక్షులుగా మొగిలిపాలెం శ్రీనివాస్ కార్యదర్శి గా పెద్ది రవికుమార్ క్యాషియర్ గా గుంటుక మధు గారిని జిల్లా అధ్యక్షులు గాలిపెల్లి నర్సయ్య కార్యదర్శి రవీందర్ పాత్లేపు శెంకర్ గారి సూచనల మేరకు కొడిమ్యాల మండలం లోని ముప్పై రెండు మంది కెమిస్ట్ లు సీనియర్ లు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ కార్యక్రమంలో లింగం కుమార్, విట్టల్,ప్రవీణ్,సాయి, భూషణ్ రెడ్డి. పెద్ది శ్రీనివాస్,సుకుమార్, శ్రీహరి, మండలం లోని మెడికల్ సభ్యులుహాపాల్గొన్నారు

## శ్రీ దుర్గా కన్వర్షన్ ఫంక్షన్ హాల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న



**-కొత్తగూడెంమాజీ ఆత్మ కమిటీ చైర్మన్ బత్తుల వీరయ్య...**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలై 27( మన వార్త ప్రతినిధి)** సుజాతనగర్ మండలం ఈరోజు నూతనంగా ప్రారంభించబడిన శ్రీదుర్గ కన్వర్షన్ హాల్ ప్రొప్రైటర్ సిరపు సుగుణ %ం%యాదగిరి రెడ్డి ప్రత్యేక అభినందన తెలియజేశారు సుజాతనగర్ ప్రాంతంలో అత్యంత ఆధునిక అంగులతో ఫంక్షన్ హాల్ నిర్మించడం చాలా సంతోషం వ్యక్తం చేశారు ప్రారంభోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు కొత్తగూడెం డివిజన్ ఆత్మ కమిటీ చైర్మన్ బత్తుల వీరయ్య సుజాతనగర్ మండలం బిఆర్ఎస్ అధ్యక్షులు రెడ్డెం తురిసిరెడ్డి కొత్తగూడెం మార్కెట్ కమిటీ డైరెక్టర్ బోడ హరినాయక్ జక్కుల ఫాల్గుణ మామిడాల సాంబశివరావు గాజుల కృష్ణ ఆవాల కార్తిక్ శేషాద్రి కిషోర్ కత్తి బాలకృష్ణ కనుగుంట్ల నిర్మల బాలాజీ నాయక్ గరిక వెంకటనారాయణ చంద్రగిరి కొండలు ఓర్సు ఉపేందర్ ఇర్ఫాన్ వెంకన్న చల్ల నాగేశ్వరరావు గుండేటి గోపి కుమార్ సాంబశివరావు చౌదరి వి ఆర్ ఎఫ్ సతీష్ తదితరులు పాల్గొన్నారు శుభాకాంక్షలు తెలియజేయడంహాజరిగిందిలి

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం..




**ఇల్లంతకుంట జులై 27 (మన వార్త ప్రతినిధి):** ఇల్లంతకుంట మండలం వల్లంపట్ల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1999-2000 సంవత్సరంలో పదో తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు ఆదివారం పాఠశాల ఆవరణలో ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. విద్యార్థిని,విద్యార్థులు పాత జ్ఞాపకాలు గుర్తు చేసుకొని ఒకరిని ఒకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఉపాధ్యాయులకు జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నక్క కనకయ్య,వెంకన్న,కళాధర్ రెడ్డి,ప్రభాకర్,రమణ రావు,శ్రీనివాస్ రెడ్డి,నాయిని ధర్మయ్య,వెంకట హనుమాన్,దొడ్ల దేవేందర్,సుధగోని సత్యనారాయణ,విఠల్,శర్పొ ద్దీన్,విద్యార్థులు..నేరెళ్ల శ్రీనివాస్,కట్ట శ్రీకాంత్ రెడ్డి,ఐరెడ్డి శ్రీకాంత్ రెడ్డి,వీర స్వామి,పర్శరాములు,సత్యం రెడ్డి,రూత,శోభ,అంజలి తదితరులుహాపాల్గొన్నారు.

### కోనేరు పూర్ణ చందర్రావు. (పెద్దబాబు) పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన మీ .దాసరి సాంబశివరావు రిపోర్టర్..



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా 27. జులై( మన వార్త ప్రతినిధి)** మన ప్రియతమ నాయకుడు కొత్తగూడెం నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత,మాజీ మంత్రి వర్యులు కోనేరు నాగేశ్వరరావు తనయుడు,కొత్తగూడెం జిల్లా ప్రముఖ పారిశ్రామిక వేత్త మరియు కోనేరు ట్రస్టు సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులుగా ఉంటు పేదలకు అన్నదానం,వస్త్రదానం,కుట్టు మిషన్ ల పంపిణీ మరెన్నో మంచి కార్యక్రమాలు చేపడుతూ ప్రజల ప్రేమాభిమానాలు పొందుతూ కొత్తగూడెం లయన్స్ క్లబ్ లో అనేక పదవులు అలంకరిస్తూ,కాంగ్రెస్ పార్టీ నాయకులుగా కార్యకర్తలకు ఎల్లవేళలా అండగా ఉంటూ ఇటీవల కాలంలో కొత్తగూడెం క్లబ్ సెక్రటరీ గా ఏకగ్రీవంగా ఎన్నికైన మన ప్రియతమ నాయకుడు కోనేరు పూర్ణచంద్రరావు( పెద్దబాబు) గారికి హృదయ పూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నాన

## కొత్తగూడెం జిల్లా కేంద్రంలో ప్రభుత్వ పీజీ కళాశాల నిర్మించాలి



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలై 27 (మన వార్త ప్రతినిధి)** పారిశ్రామిక కేంద్రమైన భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు ఎంతో చరిత్ర ఉందని ఈ ప్రాంతం భారతదేశానికి విలువైన ప్రాంతంగా కీర్తించబడుతున్నదనిఈ ప్రాంతంలో ఎక్కువ శాతం గిరిజనులు ఉన్నప్పటికీ పరిశ్రమలలో పనిచేయడానికి గిరిజనేతరులు కూడా జీవనం కొనసాగిస్తున్నారని ఖనిజ, జల, సంపదలకు నిలయం అవటమే కాక పర్యటక కేంద్రంగా కూడా కీర్తించబడుతున్నదని ఉమ్మడి ఖమ్మం జిల్లా గా ఉన్నప్పుడుసుమారు 60 సంవత్సరాల క్రితం రాష్ట్ర ప్రభుత్వ ఆధీనంలో రామచంద్ర డిగ్రీ కళాశాల, ఐటిఐ, పాలిటెక్నిక్, మైనింగ్ ఇన్స్టిట్యూట్ కూడా ఈ ప్రాంతంలో కొత్తగూడెం కేంద్రంగా రామవరం లో ఉండేది నాటి ఉమ్మడి ఖమ్మం జిల్లాకే తలమానిగం వినతి పత్రం స్వీకరించిన పార్లమెంటు సభ్యులు రామసహాయం రఘురామిరెడ్డి సానుకూలంగా స్పందించి కొత్తగూడెం జిల్లాను విద్యా కేంద్రంగా తీర్చిదిద్దుతాననిహాహామీహాఇచ్చారు,

# గుండెపోటుతో ఆటో కార్మికుడు మృతి....



**వేములవాడ, జూలై 27 (మన వార్త)**
వేములవాడ పట్టణంలో గుండెపోటుతో ఓ ఆటో కార్మికుడు మృతి చెందిన ఘటన శనివారం తీవ్ర విషాదాన్ని నింపింది. పట్టణంలోని ఓల్డ్ అర్బన్ కాలనీకి చెందిన మహమ్మద్ అబ్దుల్ రహమత్ (55) అనే వ్యక్తి ఆటో నడుపుతూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. రహమత్‌కు ఛాతీలో నొప్పి రావడంతో, ముందుగా పట్టణంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యుల సూచన మేరకు పరిస్థితి విషమంగా ఉండటంతో కరీంనగర్ ఆసుపత్రికి తరలిస్తుండగా, మార్గ మధ్యలో రహమత్ మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ?మృతుడికి భార్య, ఒక కూతురు, ఒక కొడుకు ఉన్నారు. సొంత ఇల్లు కూడా లేకపోవడంతో అద్దె ఇంట్లో ఉంటూ కుటుంబాన్ని నెట్టుకొస్తున్నారు. ఇంటి పెద్దదిక్కుగా ఉన్న రహమత్ అర్ధాంతరంగా గుండెపోటుతో మృతి చెందడంతో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. ఈ నిరుపేద కుటుంబానికి చెందిన ఆటో కార్మికుడి కుటుంబాన్ని ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని కుటుంబ సభ్యులతో పాటు ఆటో యూనియన్ కార్మికులు వేడుకుంటున్నారు.

# పేకాట జూదరులను అరెస్టు చేసిన ఎస్ఐ డి సుజిత్



**జహీరాబాద్, జులై 27 (మన వార్త):** పేకాట ఆడుతున్న అయిదు మంది జూదారులను అరెస్టు చేసినట్లు హద్నూర్ ఎస్ఐ దోమ సుజిత్ ఓ ప్రకటనలో తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం తేదీ 27 ఆదివారం న్యాల్కల్ మండలం ఖలీల్ పూర్ గ్రామ పరిధిలో హైదరాబాద్ పట్టణానికి చెందిన మాదాసు శివానంద యొక్క చెరుకు తోట మధ్య షెడ్డులో పేకాట ఆడుతున్నట్లు నమ్మదగిన సమాచారం మేరకు తన సిబ్బందితో కలిసి దాడి చెందినట్లు ఎస్ఐ తెలిపారు. పేకాట ఆడుతున్న అయిదు గురిని అదుపులోకి తీసుకుని పంచుల సమక్షంలో 52 పేకాట ముక్కలను, 17 వందల రూపాయలను, అయిదు మొబైల్ ఫోన్లను స్వాధీనపరచుకొని కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు ఎవరు పాల్పడినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్ఐహొహెచ్చరించారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక



**పెబ్బేరు.జూలై27 (మన వార్త ప్రతినిధి)**
పెబ్బేరు పట్టణంలోని శ్రీ సరస్వతి విద్యానికేతన్ పాఠశాలలో 2007బి08 సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసుకుని నేటికీ 17 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా తరగతిలోని పూర్వ విద్యార్థులందరూ కలసి ఆదివారం పట్టణంలోని పిఎన్ఆర్ పంక్షన్ హాల్లో పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక కార్యక్రమాన్ని ఏర్పాటు చేసుకున్నారు. ఆ విద్యా సంవత్సరానికి సంబంధించిన విద్యార్థులు అందరూ కలుసుకొని మొదటగా జ్యోతి ప్రజ్వలన చేసుకుని సరస్వతి పూజతో కార్యక్రమాన్ని ప్రారంభించి వారికి విద్యాబుద్ధులు నేర్పిన గురువులకు సన్మాన కార్యక్రమాలు, ఉపన్యాసాలు పూర్తిచేసుకుని 2007 నుండి జరిగినటువంటి అనుభవాలను జ్ఞాపకాలతో కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. అనంతరం పూర్వ విద్యార్థులు పూర్వ ఉపాధ్యాయులు అందరూ మిఠాయిలు తినిపించుకొని సంతోషాలను పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ కార్యక్రమాన్ని సంతోషంగా నిర్వహించారు. కార్యక్రమంలో పూర్వ ఉపాధ్యాయులు రవీందర్,రాధారాణి,బాలరాజు,సూర్య కర్ణ,రాఘవేందర్ గౌడ్,కుమార్, మురళి,రాజేష్ గౌడ్ పూర్వ విద్యార్థులు రాజశేఖర్,వీరారెడ్డి,సురేష్,శ్రావణ్,రఘు,బాలరాజు,అశోక్,రాజు,మంజుల,తులసి,గౌరీ,వరలక్ష్మి,అరుణ,సునీత తదితరులుహొపాల్గొన్నారు.

# చికిత్స పొందుతూ వ్యక్తం మృతి...



**చిన్న శంకరంపేట జులై 27 (మన వార్త ప్రతినిధి నరేందర్)**
బైక్ పైనుంచి పడి వ్యక్తి చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందిన సంఘటన చిన్న శంకరంపేట మండలంలోని మిర్జాపల్లి గ్రామంలో చోటుచేసుకుంది స్థానిక పోలీసుల కథనం ప్రకారం మిర్జాపల్లి గ్రామానికి చెందిన కిషోర్ కుమార్ (35) ఈనెల 15వ తేదీన మండల కేంద్రంలోని పెట్రోల్ పంపు లో తన బైక్ లో పెట్రోల్ పోసుకొని వెళ్తుండగా ఆకస్మాత్తుగా కింద పడిపోయాడు తలకు తీవ్రంగా గాయం కావడంతో వెంటనే ఆసుపత్రికి తరలించారు మెరుగైన వైద్యం కోసం హైదరాబాదులోని గాంధీ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తుండగా ఆదివారం మృతి చెందాడు, మృతుడికి భార్య నవనీత ఇద్దరు చిన్నారులు ఉన్నారు కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లుహొతెలిపారు.

# అయ్యప్ప ఆలయానికి భక్తుల విరాళం..



**ఇల్లంతకుంట జూలై 27 (మన వార్తా ప్రతినిధి):**
రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల కేంద్రంలోని అయ్యప్ప ఆలయానికి మండలంలోని కంది కట్కూర్ గ్రామానికి చెందిన ముత్యం సతీశ్ గౌడ్,బాలాగౌడ్ సోదరుడు 20,కుర్చీలు,1,టబు కుర్చీ,గ్రైండర్ లను అయ్యప్ప భక్తుల ఆధ్వర్యంలో ఆదివారం అందజేశారు. ముత్యం సోదరులకు పలువురు భక్తులు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప అఖిల భారత అయ్యప్ప దీక్ష సమితి జిల్లా అధ్యక్షులు మంద చక్రధర్ రెడ్డి,ఈదుల రవీందర్ రెడ్డి,కొట్టే వెంకన్న,తూముకుంట మోహన్ రెడ్డి,ఎర్రోజు గోపాల్ చారి,నాగసముద్రాల చారి,రాములు తదితరులుహొపాల్గొన్నారు.

# పాత్రికేయులు శిక్షణ తరగతుల వల్ల మరింత జ్ఞానాన్ని పెంచుకోవాలి



**–తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి...**

**వరంగల్ జూలై 27(మనవార్త ప్రతినిధి):** పాత్రికేయులు సామాజిక బాధ్యతతో విలువలతో కూడిన జర్నలిజాన్ని మాత్రమే చేయాలని తద్వార సమాజంలో ప్రజల ఆదరణ పొందుతామనిహొతెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి అన్నారు. వరంగల్ పట్టణంలోని ఉర్స్ కరీమాబాద్ తాళ్ల పద్మావతి ఇంటర్నేషనల్ స్కూల్లో తెలంగాణ మీడియా అకాడమీ ఆధ్వర్యంలో ఆదివారం వరంగల్ జిల్లా ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా లో ఐదు సంవత్సరాల లోపు పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులకు మీడియా అకాడమీ ఆధ్వర్యంలో నోటిఫికేషన్ విడుదల చేసి డిపిఆర్ఓ ద్వారా దరఖాస్తులు స్వీకరించి గుర్తింపు పొందిన మీడియాకు ఎంపిక చేసిన విధంగా రెండు రోజులపాటు నిర్వహిస్తున్న శిక్షణ తరగతుల కార్యక్రమానికి శ్రీనివాస్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరెడ్డి నైతిక నియమాలు – మీడియా చట్టాలు అనే అంశంపై మాట్లాడుతూ మీడియా అకాడమీ నిర్వహిస్తున్న పాత్రికేయుల శిక్షణ తరగతుల వల్ల మరింత జ్ఞానాన్ని పెంచుకునే అవకాశం ఉ ంటుందని అన్నారు. వార్తల సేకరణలో సామాజిక ప్రభావం వంటి అంశాలు పూర్తిగా కొత్త రూపం దాల్చాయని తెలిపారు. ప్రస్తుతం డిజిటల్ మీడియా రంగంలో వేగంగా వార్తల సేకరణ సులభం అవుతుందని అన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా జర్నలిస్టులకు కావలసిన శిక్షణ ఇవ్వడానికి మీడియా అకాడమీ అన్ని చర్యలను చేపట్టి శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామన్నారు. పాత్రికేయులు నైతిక విలువలు కాపాడుకోవడంతోపాటు పారదర్శకతతో కూడిన వార్తలను ప్రచురించినప్పుడే ప్రజల్లో పాత్రికేయులపై గౌరవం పెరుగుతుందన్నారు. జర్నలిస్టులు నైతిక ప్రమాణాలు పాటించాలని అన్నారు. ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఆవిర్భావం,వర్కింగ్ జర్నలిస్ట్. నాన్ వర్కింగ్ జర్నలిస్ట్ తదితర అంశాలపై ఆయన విపులంగా తెలియజేశారు. భవిష్యత్తులో పత్రిక నిర్వహణలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ప్రధాన పాత్ర పోషించబోతుందని, తదనుగుణంగా రాబోవు కాలంలో జర్నలిస్టులకు టెక్నాలజీ,ఫ్యాక్ట్ చెక్ వంటి టెక్నికల్ అంశాలతో కూడిన తరగతులను మీడియా అకాడమీ తరపున నిర్వహిస్తామని అన్నారు. కే శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ జర్నలిజం గతం, వర్తమానం,భవిష్యత్తు మీడియా , ధోరణులు ఆధునిక యుగంలో మీడియాలో వస్తున్న మార్పుల గురించి వివరించారు. సోషల్ మీడియా యూట్యూబ్ లో వస్తున్న వార్తలు క్షణాల్లో ప్రజల్లో వెళ్తున్నాయని తెలిపారు. చిల్ల మల్లేశం భాష, తప్పొప్పులు,దిద్దుబాట్లపై జర్నలిస్టులకు కూలంకషంగా వివరించారు. ఆయా రిపోర్టర్లు వార్తలను డెస్క్ కు పంపించే సమయంలో వాడుక భాషలో మాత్రమే వార్తలను పంపాలని, అవసరంలేని సాహిత్య పదజాలం, అర్థం కాని తెలుగు పదాలను వార్తలలో ఉపయోగించకూడదని అన్నారు. దిలీప్ రెడ్డి సమాచార హక్కు చట్టం 2005 గురించి సమగ్రంగా వివరించి జర్నలిస్టుల సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమం లో మీడియా అకాడమీ కార్యదర్శి వెంకటేశ్వర రావు,మేనేజర్ శైలేష్ రెడ్డి,టియుడబ్ల్యూజే.ఐ జె యు అధ్యక్షులు శ్రీ రామ్ రామ్ చందర్ ప్రధాన కార్యదర్శి మట్టదుర్గా ప్రసాద్ తాళ్ళ పద్మావతి విద్యాసంస్థల డైరెక్టర్ డా. వరుణ్,డిపిఆర్ఓ ఆయుబ్ అలీ,పాత్రికేయులు తదితరులుహొపాల్గొన్నారు.

# శ్రీరంగాపూర్ మండల నూతన యాదవ కమిటీ ఎన్నిక




**మన వార్త శ్రీరంగాపురం ప్రతినిధి జులై 27 :** శ్రీరంగాపురం మండల కేంద్రంలోని శ్రీకృష్ణ యాదవ యువజన సంఘం ఆధ్వర్యంలో ఆదివారం రోజు సర్వసభ్య సమావేశం నిర్వహించడం జరిగిందని అలాగే నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేసుకోవడం జరిగిందని నూతన అధ్యక్షులు కటిక చింతలయ్య తెలపడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్వసభ్య సమావేశంలో పెద్దల యొుక్క అనుభవాలను,విద్యావంతులు,ఉద్యోగస్తుల సూచనలను,యువత ఆలోచనలతో ఆసక్తికరంగా నిర్వహించుకోవడం జరిగిందని,గత కార్యవర్గానికి వీడ్కోలు పలుకుతూ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందనిహొవారుహొతెలిపారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన బిఆర్ఎస్ నియోజకవర్గ ఇన్చార్జి కంటారెడ్డి గారి తిరుపతిరెడ్డి



**నిజాంపేట జూలై 27 (మన వార్త ప్రతినిధి నరేందర్)**
నిజాంపేట మండల పరిధిలోని రజాక్ పల్లి గ్రామానికి చెందిన కంపె రాజు (35) ఆదివారం అకస్మాత్తుగా గుండెపోటుతో మరణించడం జరిగింది. ఇట్టి విషయాన్ని గ్రామ బిఆర్ఎస్ నాయకులు బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ కంఠారెడ్డి తిరుపతిరెడ్డి దృష్టికి తీసుకెళ్ళగా తక్షణ సహాయం కింద మృతుని కుటుంబానికి 5వేల రూపాయల ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ నారా గౌడ్, వొజ్జ కనకరాజు,కొమురయ్య, దుండిగల లింగం,ఐలయ్య, నవీన్,గ్రామస్తులు తదితరులుహొపాల్గొన్నారు.

# బీజేపీ పార్టీలో చేరిన వంతడుపుల గ్రామస్తులు...



**ఇల్లంతకుంట జూలై 27 (మన వార్త ప్రతినిధి)**
రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలోని వంతడుపుల గ్రామానికి చెందిన ప్రజలు పెద్ద ఎత్తున ఆదివారం కరీంనగర్ లో బీజేపీ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మార్గదర్శనంలో,బీజేపీ జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి వారి ఆధ్వర్యంలో బీజేపీ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ నూతన సభ్యులకు పార్టీలో చేరిన వారికి కండువలు కప్పి మనస్ఫూర్తిగా బీజేపీ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ నిరుపేదల అభివృద్ధికి బిజెపి పార్టీ కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని బిజెపి పార్టీని గ్రామ గ్రామాన బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరూ కష్టపడాలని ఆయన సూచించారు,పార్టీ బలోపేతానికి ఎవరు కష్టపడి పని చేస్తారో వారికి తగిన గౌరవం లభిస్తుందన్నారు. పార్టీలో నూతన సభ్యులు మాట్లాడుతూ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ దేశ ప్రజల సంక్షేమం కోసం చేపడుతున్న పథకాలు,బడుగు,బలహీనవర్గాల అభివృద్ధికి గడుతున్న కృషి దేశవ్యాప్తంగా ప్రజల మనసులను గెలుచుకుంటుంది అదే స్ఫూర్తితో,మోడీ వారి నాయకత్వానికి ఆకర్షితులై పార్టీలో మనస్ఫూర్తిగా చేరుతున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి,మండల అధ్యక్షులు భూమల్ల అనిల్ కుమార్,అడిచెర్ల రాజు,సామ బాలురెడ్డి,చిమ్మన గొట్టు శ్రీనివాస్,బత్తిని స్వామి,చింతలపల్లి రాజిరెడ్డి,తిప్పారపు శ్రావణ్,బొల్లారం ప్రసన్న,మిట్టపల్లి మధు,పండుగ నరేశ్,శక్తి కేంద్రం ఇన్చార్జి కాటపల్లి రవీందర్ రెడ్డి,సామ సంతోష్ కుమార్,తదితరులుహొపాల్గొన్నారు.

# నందిగామలో రెడ్డి సంఘం నూతన కార్యవర్గం ఏర్పాటు...




**నిజాంపేట జూలై 27 (మన వార్త ప్రతినిధి నరేందర్)**
నిజాంపేట మండల పరిధిలోని నందిగామ గ్రామంలో ఆదివారం నూతన రెడ్డి సంఘం కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. రెడ్డి సంగం నూతన అధ్యక్షుడిగా వై.ప్రభాకర్ రెడ్డి, ఉపాధ్యక్షుడు గా వై.నాగిరెడ్డి కార్యదర్శిగా వై.నారాయణ రెడ్డి, ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెడ్డి సంఘ సభ్యులందరం సమావేశం ఏర్పాటు చేసుకొని నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగిందని, అందరూ రెడ్డి సంఘ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. సంఘం అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని, ప్రతి ఒక్కరు సహకరించాలని వారు కోరారు,ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం సభ్యులు తదితరులుహొపాల్గొన్నారు.

## పలు శుభ కార్యక్రమల్లో పాల్గొన్న డోకూరి ప్రభాకర్ రెడ్డి



**తలకొండపల్లి జులై 27 మన వార్త ప్రతినిధి**
తలకొండపల్లి మండలం పరిధిలోని వెల్జాల్ గ్రామంలో శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానంలో ఏ.ఎం.సి. డైరెక్టర్ చర్ల వెంకటరెడ్డి దంపతులు సత్యనారాయణ స్వామి వ్రతం నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తలకొండపల్లి మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డోకురి ప్రభాకర్ రెడ్డి, పాల్గొన్నారు. అనంతరం. అంతారం గ్రామానికి చెందిన జవ్వాజి రాములు కూతురు నిశ్చితార్థంలో పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు. పాతకోట తండాలో బోనాల్లో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో పాత కుంట తండా మాజీ సర్పంచ్ జీర్య , రాజేందర్ నాయక్, రామచంద్రనాయక్, కాట్రాజ్ గణేష్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అవాంఛ నరసింహ రాజు రెడ్డి, పోతుగంటి గణేష్, సురేష్ మల్లేష్ శ్రీను కుర్ర రాజు, రామ్ చందర్, ముఖం శేఖర్, పురుషోత్త, చుక్కాపూర్ గ్రామ అధ్యక్షులు, రాజలింగం, రఘు,శ్రీశైలం,దశరథం,గ్రామస్తులు పెద్ద ఎత్తునహాపాల్గొన్నారు.

## పొంగిపొర్లుతున్న సున్నం మతడి...



**చిన్న శంకరంపేట జూలై 27 (మన వార్త ప్రతినిధి నరేందర్)**
చిన్న శంకరంపేట మండలంలో గత మూడు రోజులుగా వర్షాలు కూరుస్తున్నందున మండల పరిధిలోని చిన్నాయపల్లి షేర్ పల్లి గ్రామాల సరిహద్దులో ఉన్న సున్నం మత్తడి చెరువు నిండి అలుగు పారుతుంది, దీంతో ఆ అలుగునీరు వాగు నుంచి నేరుగా చిన్న శంకరంపేట మండలం అంబాజీపేట పెద్ద చెరువులోకి నీరు వచ్చి చేరుతుండడంతో రైతులు ఆనందం వ్యక్తంహాచేస్తున్నారు.

## బొగత జలపాతాలను సందర్శకుల భద్రత దృష్ట్యా తాత్కాలికంగా నిలుపుదల



**-ప్రజలు ఎవ్వరు కూడా ప్రాజెక్టులు,చెరువుల దగ్గరకు వెళ్ళవద్దు...**
**-పర్యాటకులు పర్యటించకుండా సహకరించాలి...**
**-జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్...**
**ములుగు జులై 27 మనవార్త**
భారీ వర్షాల కారణంగా బొగత జలపాతాలను సందర్శకుల భద్రత దృష్ట్యా తాత్కాలికంగా నిలుపుదల చేయడం జరిగిందని, ప్రజలు ఎవ్వరు కూడా ప్రాజెక్టులు, చెరువుల దగ్గరకు వెళ్ళవద్దనీ, పర్యాటకులు పర్యటించకుండా సహకరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఆదివారం ఒక ప్రకటన లో తెలిపారు.ఇతర ప్రాంతాలు ముత్యందర జలపాతాలు, కొంగల జలపాతాలు, మామిడిలోద్ది జలపాతాలు, కృష్ణపురం జలపాతాలు మొదలైన వాటిని కూడా పర్యాటకుల భద్రతా కారణాల దృష్ట్యా శాశ్వతంగా మూసివేయడం జరిగిందని, ఈ జలపాతాలను సందర్శించడానికి అనుమతి లేదని,ఈ సూచనలను ఉల్లంఘిస్తే కఠినంగా వ్యవహరించి, కేసు నమోదు చేయడం జరుగుతుందని, తిరిగి పై జలపాతాలను సందర్శించే తేదీలను తర్వాత ప్రకటిస్తామనీ ఆ ప్రకటనలో ఆయన తెలిపారు.వర్షాకాలం దృష్ట్యా తక్షణ సహాయం కొరకు కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్ నెంబర్. 18004257109 ల్యాండ్ లైన్ నెంబర్ లకు సంప్రదించాలని కలెక్టర్ సూచించారు. కంట్రోల్ రూమ్‌లో 24 గంటలు అధికారులు, సిబ్బంది షిఫ్టుల వారిగా అందుబాటులో ఉంటూ, వర్షానికి, జలమాయమైయ్యే ప్రాంతాల సమస్య కు సంబంధించిన ఫిర్యాదులు అందిన వెంటనే సంబంధిత శాఖల అధికారులను తక్షణ పరిష్కార నిమిత్తం పంపడం జరుగుతుందని, ప్రజలు అత్యవసర సేవలకు తహసీల్దార్, ఎంపీడీఓ, గ్రామ కార్యదర్శులను సంప్రదించాలని కలెక్టర్ సూచించారు.వరద ఉధృతి ఎక్కువ ఐతే వెంటనే జిల్లా యంత్రాంగం ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలకు వెళ్లాలని సూచించారు. ఎలాంటి ప్రాణ నష్టం జరగకుండా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తుందని ప్రజలు సహకరించాలని కలెక్టర్‌హాపేర్కొన్నారు.

## సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించండి



**-జీఎంపిఎస్ జిల్లా కార్యదర్శి కాల్వ సురేష్ యాదవ్ ...**
**శంకరపట్నం:జూలై27(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**
గ్రామ ప్రాథమిక గొర్రెల పెంపకందారుల సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలని గొర్రెలు, మేకల పెంపకందారుల సంఘం (జీ,ఎం,పీ,ఎస్)జిల్లా ప్రధాన కార్యదర్శి కాల్వ సురేష్ అన్నారు.ఆదివారం శంకరపట్నం మండల కేంద్రంలో సంఘం సమావేశం మండల అధ్యక్షుడు కేషవేని రవి యాదవ్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ,, గొర్ల కాపరులు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని మేత దగ్గర నుండి వైద్యం,మందుల కొరత ఉందన్నారు.గ్రామ స్థాయి నుండి ప్రాథమిక గొర్రెల పెంపక దారుల సహకార సంఘాలు బలోపేతం చేస్తే కొంత వరకు గొర్ల కాపరుల సమస్యలు పరిష్కారం అయ్యే అవకాశం ఉంటుందని అన్నారు.జిల్లావ్యాప్తంగా 243 సహకార సంఘాలు ఉండగా 130 సంఘాలకు మాత్రమే ఎన్నికలు నిర్వహించారని అన్నారు.శంకరపట్నం మండలంలో పూర్తిస్థాయిలో ఎన్నికలు నిర్వహించలేదని 18 సంఘాలకు గాను 8 సంఘాలకు మాత్రమే ఎన్నికలు నిర్వహించారని అన్నారు.మిగితా సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలని అధికారులను కోరారు..ఈ కార్యక్రమంలో గొర్రెలు మేకల పెంపకదార్ల సంఘం మండల గౌరవ అధ్యక్షులు గొర్ల కొమరయ్య యాదవ్,మండల కార్యదర్శి కన్నెవేణి తిరుపతి యాదవ్,ఇప్పలపల్లి మాజీ సర్పంచ్ సంపత్ కురుమ, గద్దపాక సహకార సంఘం అధ్యక్షుడు జంగ జైపాల్ యాదవ్,ముక్కెర కొమురయ్య యాదవ్,దొంగల తిరుపతి యాదవ్,బోయిని రాజయ్య యాదవ్,బూస తిరుపతి యాదవ్ తదితరులుహాపాల్గొన్నారు.

## 9 కోట్ల 70 లక్షలతో రోడ్డు ప్రారంభించి మాట నిలబెట్టుకున్న కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి




**కల్వకుర్తి.జులై 27. మన వార్త ప్రతినిధి**
నాగర్ కర్నూలు జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం లోని పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన మరియు ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నా కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, ఈ సందర్భంగా మాట్లాడుతూ జూపల్లి నుండి నెమలికుంట తండా వరకు రైతన్నల కోరిక మేరకు 9 కోట్ల రూపాయలతో రోడ్డు ప్రారంభోత్సవం చేయడం జరిగిందని. రైతన్నలకు మాట ఇచ్చిన ప్రకారంరెండు కోట్ల 70 లక్షలతో బీటీ రోడ్డు జూపల్లి గ్రామం నుండి నెమలికుంట తాండవరకు మూడు కిలోమీటర్ల వరకు ప్రారంభోత్సవం చేయడం జరిగిందని జూపల్లి నుండి వంగూర్ గేట్ వరకు మూడు కిలోమీటర్లు 9 కోట్ల రూపాయల వ్యయంతో ఆర్ ఎం బి నిధుల ద్వారా బీటీ రోడ్డు శంకుస్థాపన చేశారు, అంతేకాకుండా జూపల్లి గ్రామంలో రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకుల ద్వారా 25 మందికి రేషన్ కార్డులు పంపిణీ చేశారు కల్వకుర్తి మార్కెట్ యార్డులో 49 లక్షల రూపాయల వ్యయంతో షాపింగ్ కాంప్లెక్స్ మరమ్మత్తుల శంకుస్థాపన చేశారు.మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ లా కమిషన్ల కోసం తను పనిచేయని తన లక్ష్యం తన ధ్యేయం కల్వకుర్తి అభివృద్ధి అని అదే లక్ష్యంగా ముందుకెళ్తున్నాననిహాఆయనహాఅన్నారు

## మురికి కలువ పైనే టిఫిన్ సెంటర్



**-చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి...**
**జహీరాబాద్, జులై 27 (మన వార్త):** జహీరాబాద్ నియోజకవర్గ కేంద్రం గుండా ఉన్న జాతీయ రహదారి పక్కన గల మురికి కాలువల పై కొనసాగుతున్న టిఫిన్ సెంటర్ లపై తగు చర్యలు తీసుకోవాలని పలువురు స్థానికులు కోరుతున్నారు. అసలే వర్షాకాలం అని, అందులో ఎక్కడి కక్కడ మురికి నీరుతో పారుతున్న మురికి కాలువ పైనే టిఫిన్ సెంటర్ లను నడుపడం బాధాకరం అంటున్నారు. మురికి కాలువ పై వాలే దోమలు, విష పూరిత క్రిమి కీటకాలు తినుబండారాల పై వాలుతున్నాయని, దోమలు వాలిన తిను బండారాల ను తిన్న ప్రజలు రోగాల బారిన పడే ప్రమాదం ఉందని వాపోతున్నారు. ఏమాత్రం శుభ్రత పాటించని జహీరాబాద్ పట్టణ బస్ స్టాండ్ ఎదురుగా ఉన్న సింధు టిఫిన్ సెంటర్ కు సంభందించిన తినుబండారాలు మురికి కాలువ పక్కనే పెట్టీ అమ్ముతున్నారు. ప్రజలు కూడా పని హడా విడిలో మురికి కాలువను గమనించకుండా దోమలు వాలిన టిఫిన్ లను తింటున్నారు. అలాంటి ఆహారాలు తినడంతో అనారోగ్యాలకు గురి అయ్యే అవకాశాలు ఉన్నాయని, జహీరాబాద్ పురపాలక సంఘం కమీషనర్, శానిటరీ అధికారులు తగు చర్యలు తీసుకోవాలని పలువురు విజ్ఞప్తులుహాచేస్తున్నారు.

## ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన..



**జమ్మికుంట, జులై 27( మన వార్త ప్రతినిధి):**
భగవాన్ శ్రీ సత్య సాయి బాబా శత జయంతి వేడుకల సందర్భంగా శ్రీ సత్యసాయి సేవా సంస్థలు మరియు ఏషియన్ వాసుక్యులర్ హస్పటల్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత రక్తనాళాల వైద్య శిబిరం నిర్వహించారు. ఇందులో భాగంగా వెరికోస్ వెయిన్స్, మెడ భాగంలో, పొట్ట భాగంలో మూసుకు పోయిన రక్తనాళాలను సరి చేయుట శరీరంలోని ఏ భాగంలోని రక్తనాళాల కైనా యాంజియో ప్లాస్టి చెక్కర వ్యాధి, డయాలసిస్, బోదకాలు రోగులకు వైద్య పరీక్షలు చేశారు.ఈ కార్యక్రమంలో ఏషియన్ హాస్పిటల్ నుండి డాక్టర్ ప్రమోద వాస్కులర్ సర్జన్, కుమార్, ప్రవంతి, ఆర్తి, కళ్యాణి ఆసుపత్రి సిబ్బంది తో పాటుగా సత్యసాయి సేవా సంస్థల జిల్లా అధ్యక్షులు పి లింగమూర్తి, జమ్మికుంట సత్యసాయి సేవా సమితి కన్వీనర్ గన్ను సతీష్ కుమార్, సేవాదళ్ సభ్యులు గనుప్రియ, సాయి సత్య శ్రీ, నిత్యశ్రీ, మాధురి, రాజేందర్, తదితర సాయి సేవకులు పాల్గొన్నారు. సుమారు 250 మంది కి ఉచితంగా వైద్య పరీక్షలు చేసినట్లు జమ్మికుంట సేవా సమితి కన్వీనర్ సతీష్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూస్వామి వారి శతజయంతి మహోత్సవాలను పురస్కరించుకొని ఈ ఉచిత రక్తనాళాల వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, దీనికి జమ్మికుంట పరిసర ప్రాంతాల ప్రజలు వైద్య పరీక్షలు చేసుకోవడం,విశేష స్పందన రావడం సంతోషాన్ని కలగజేసిందని అన్నారు .స్వామి వారి దయతో మునుముందు ప్రజలకు మరింత కావలసిన వైద్య సేవలని సంస్థ ద్వారా ఉచితంగా అందజేసే సేవలు నిర్వహిస్తామనిహాతెలిపారు.

## చిన్ననాటి స్నేహితుడికి స్నేహితులు సహాయం..



**-స్నేహితుడి కూతురి పేరిట డిపాజిట్...**
**జమ్మికుంట, జులై 27(మన వార్త ప్రతినిధి):**
తమతోపాటు చిన్నప్పటినుండి కలిసి మెలిసి ఉన్న స్నేహితుడు నిజజీవితంలో భార్యను కోల్పోయి ఆ కుటుంబానికి స్నేహితులందరూ వేమున్నామంటూ ఆపన్న హస్తము అందజేశారు.జమ్మికుంట మండలంలోని కోరపల్లి ప్రభుత్వ పాఠశాలలో 1996-97 విద్యా సంవత్సరంలో విద్య నేర్చుకున్న చిన్ననాటి స్నేహితులందరూ కలిసి అదే పాఠశాలలో విద్యనభ్యసించిన స్నేహితుడికి అండగా నిలిచారు. ముత్యాల అశోక్ అతని భార్య ముత్యాల అనిత అనారోగ్యంతో ఇటీవల కాలంలో మృతి చెందింది. వారికి కూతురు ముత్యం మాన్య ఉంది. ముత్యాల అశోక్ కు అండగా తనతోపాటు చదువుకున్న తోటి విద్యార్థులు అందరూ కలిసి 20వేల 116 రూపాయలను అశోక్ కూతురైన మాన్య పేరిట సుకన్యా పథకం కింద డిపాజిట్ చేశారు. ఈ పత్రాలను జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండలం నాగూర్లపల్లి గ్రామంలో ఉంటున్న మిత్రుడికి అందజేశారు. ఈ కార్యక్రమంలో సందీప్ కుమార్ శ్రీనివాస్ రెడ్డి, వెంకటేష్, రాంబాబు, తిరుపతి, శ్రీనివాసరావు ,సదానందం రాజు ,తదితరులుహాపాల్గొన్నారు.

## బి.టి.ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో యువతి వివాహానికి టేకు మంచాల వితరణ



**-వ్యవస్థాపకులు బెంద్రం తిరుపతిరెడ్డి...**
**ఇల్లంతకుంట జులై 27 (మన వార్త ప్రతినిధి):**
రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలోని కేశన్నపల్లె గ్రామానికి చెందిన వజ్జపెల్లి పద్మ-నర్సింగరావు కూతురు అర్చన-నవీన్ వివాహానికి ఆదివారం రోజున 10 వేల రూపాయల విలువ గల టేకు మంచాలను బిటిఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు యంత్రం బెంద్రం తిరుపతిరెడ్డి అందజేశారు.ఫౌండేషన్ వ్యవస్థాపకులు మాట్లాడుతూ ఇల్లంతకుంట మండలంలోని పేద కుటుంబాల కుమార్తెల వివాహాలకి ఎల్లప్పుడూ పేదలకు అండగా బిటిఆర్ ఫౌండేషన్ ద్వారా సహాయాలు అందిస్తూనే ఉంటామన్నారు.ఈ సహాయ సేవ శుభ కార్యక్రమంలో పాల్గొన్న ఫౌండేషన్ సేవ ప్రతినిధులు నాయకులు ఇట్టిరెడ్డి లక్ష్మారెడ్డి,సామ రమణారెడ్డి,గజ్జల శ్రీనివాస్,వజ్జపెల్లి సంజీవరావు,వజ్జపెల్లి హనుమంతు,వజ్జపెల్లి గణేష్,యాదన్ రావు,వజ్జపెల్లి హరీష్,వజ్జపెల్లి అనిల్,శంకర్,రమేష్,మహేందర్,శ్రీనివాస్ తదితరులు పాల్గొని నూతన వధువునుహాఆశీర్వదించారు.

# వర్షానికి కూలిన ఇల్లు



**–ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకుంటున్న బాధిత కుటుంబం...**

**శంకరపట్నం:జూలై27(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**


ఇటీవల కురుస్తున్న వర్షాలకు ఇల్లు కూలిందని బాధితుడు బోరున విలపించాడు. కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం మొలంగూర్ గ్రామానికి చెందిన జంపాల పోచయ్య,రాధమ్మలకు చెందిన ఇల్లు శనివారం రాత్రి కూలింది. ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకొని ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని బాధిత కుటుంబం ప్రభుత్వాన్ని కోరుకుంటున్నారు.

# నిజంగానే టీ తాగితే తలనొప్పి తగ్గుతుందా



టీ అంటే ఇష్టపడని వారు ఉండరు. ప్రతి ఒక్కరూ ఎంతో ఇష్టంగా టీ తాగుతుంటారు. కొందరు రోజుకు ఒకసారి తాగి మరికొందరు రోజుకు రెండు లేదా మూడు సార్లు తాగుతుంటారు. అయితే చాలా మంది టీ తాగడం వలన తలనొప్పి తగ్గుతుంది అని చెబుతుంటారు. అంతే కాకుండా ఆఫీసుల్లో కూడా వర్క్ చేసేటప్పుడు మైండ్ ఫ్రెష్‌గా ఉండాలని, తలనొస్తుందని టీ తాగడానికి ఎక్కువ ఇంట్రెస్ట్ చూపిస్తుంటారు. మరి నిజంగానే టీ తాగితే తలనొప్పి తగ్గుతుందా? అసలు వాస్తవం ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం. నిపుణుల అభిప్రాయం ప్రకారం.. టీ తాగడం వలన తక్షణ శక్తి లభించి, ఎనర్జిటిక్‌గా ఉంటారు. అయితే తలనొప్పి తగ్గుతుందా అంటే? టీ అనేది తలనొప్పి పెరిగేలా చేస్తుంది అంటున్నారు కరెంట్ ఓపీనియన్ ఇన్ న్యూరాలజీ వారు. వారు ఓ సమీక్షలో ప్రచురించగా టీలో ఉండే కెఫిన్ తలనొప్పి పెరిగేలా చేస్తుందని తెలిపారు. అలాగే టీ బదులు హెర్బల్ టీ తలనొప్పి తగ్గేలా చేస్తుందంట. అంతే కాకుండా అల్లం టీ తాగడం వలన త్వరగా తలనొప్పి తగ్గుతుందంట. కానీ టీ తగడం వలన తలనొప్పి పెరిగే ఛాన్స్ ఉందని, అలాగే అతిగా టీ తాగడం వలన చాలా సమస్యలు వస్తాయంటున్నారు ఆరోగ్య నిపుణులు. అంతే కాకుండా కొంత మంది టీకి ఎక్కువగా అలవాటు పడటం వలన వారు టీ తాగకపోతే తలనొప్పి లాంటి సమస్యలు ఎదుర్కొనే అవకాశం ఉందని వారు చెబుతున్నారు.

# నైట్ ఈ డ్రింక్స్ తాగితే ప్రశాంతంగా నిద్ర పడుతుంది?




రాత్రిళ్ళు ప్రశాంతంగా నిద్ర పట్టాలంటే ఇప్పుడు చెప్పే ఈ డ్రింక్స్ ఖచ్చితంగా తాగాలి. పాలు, దాల్చినచెక్క ఇంకా అల్లం వంటి ఇతర సుగంధ ద్రవ్యాలతో పసుపు కలపాలి. అప్పుడు గోల్డెన్ మిల్క్ లాగా మారుతాయి. పసుపులో కర్కుమిన్ అనేది ఉంటుంది. ఇది మంచి నిద్రను అందిస్తుంది. పైగా ఇందులో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ, యాంటీఆక్సిడెంట్ లక్షణాలు ఉంటాయి. అందుకే నిద్రపోయే ముందు ఈ పసుపు పాలు తాగడం వల్ల వాపు తగ్గుతుంది. దీనివల్ల నిద్ర నాణ్యత మెరుగుపడుతుంది. అందుకే నిద్రించే ఒక గంట ముందు ఈ పసుపు పాలను తాగడం మంచిది. ఇది జీర్ణక్రియను మెరుగుపరచడంతో పాటు రోగనిరోధక శక్తిని పెంచడంలో కూడా సాయపడుతుంది. అలాగే అల్లంలో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ, డైజెస్టివ్ గుణాలు ఉన్నాయి. కండరాలను రిలాక్స్ చేయడంతో పాటు మంచి నిద్రను ప్రేరేపిస్తుంది. నిద్రించే ముందు అల్లం టీ తాగడం వల్ల అజీర్ణం, ఉబ్బరం తగ్గుతుంది. ప్రశాంతమైన నిద్ర పోవచ్చు. నిద్రకు ఒక గంట ముందు సాయంత్రం ఈ అల్లం టీని సేవించాలి. అల్లం టీ కూడా వికారం తగ్గించడంతో పాటు రక్త ప్రసరణను మెరుగుపరచడంలో సాయపడుతుంది. ఇక అశ్వగంధ అనేది అడాప్టోజెనిక్ హెర్బ్. శరీరంలో ఒత్తిడిని తగ్గించి విశ్రాంతిని కలిగిస్తుంది. ఇది కార్టిసాల్ స్థాయిలను తగ్గించే గుణాలను కలిగి ఉంటుంది. ఒత్తిడికి సంబంధించిన హార్మోన్ ఇంకా మంచి నిద్రను ప్రోత్సహిస్తుంది. నిద్రవేళకు ఒక గంట ముందు సాయంత్రం సమయంలో ఈ అశ్వగంధ టీని సేవించడం మంచిది. ఈ అశ్వగంధ టీ మానసిక స్థితిని మెరుగుపరచడంలో అద్భుతంగా ఉపయోగపడుతుంది. ఇంకా అలాగే పిప్పరమింట్ టీ రిఫ్రెష్‌గా ఉండటమే కాదు.. మీ కండరాలను రిలాక్స్ చేయడంలో కూడా చాలా బాగా సాయపడుతుంది. అలాగే, ఇది టెన్షన్‌ను కూడా ఈజీగా తగ్గించగలదు. అందువల్ల మీకు మంచి నిద్ర పడుతుంది. అందుకే నిద్రపోయే ఒక గంట ముందు సాయంత్రం ఈ టీని సేవించడం మంచిది. పిప్పరమింట్ టీ కూడా జీర్ణక్రియకు బాగా సాయపడుతుంది. ఇది ప్రేగు సింట్రోమ్ లక్షణాలను కూడా తగ్గిస్తుంది. అలాగే లావెండర్ అనేది మంచి సువాసనను కలిగి ఉంటుంది. ఇది ఒత్తిడి, ఆందోళనను తగ్గించడంలో సాయపడుతుంది. అందుకే నిద్రకు ముందు లావెండర్ టీ తాగడం వల్ల మనస్సు, శరీరానికి విశ్రాంతి లభిస్తుంది. తద్వారా మంచి నిద్ర పడుతుంది. మీరు నిద్రకు ఒక గంట ముందు ఈ టీని తీసుకోవడం మంచిది. ఇక లావెండర్ టీ కూడా యాంటీఆక్సిడెంట్ లక్షణాలను కలిగి ఉంది. జీర్ణ సమస్యలను తగ్గించడంలో ఇది చాలా అద్భుతంగా సాయపడుతుంది.

# ఆరోగ్యానికి ఆల్‌బుఖారా...



సీజనల్ పండ్లలో ఆల్‌బుఖారా ముఖ్యమైనవి. ఇవి వర్షాకాలంలో మార్కెట్‌లో అందుబాటులోకి వస్తాయి. ఎరుపు రంగులో ఉండి.. నిగ నిగ లాడుతూ నోట్లో నీరు ఊరేలా చేస్తాయి. అయితే ఇవి కాస్త పుల్ల పుల్లగా ఉన్నప్పటికీ చాలామంది ఈ పండు ఇష్టంగా తింటుంటారు. అలాగే వర్షాకాలం సీజన్ పోయేంతవరకు చిన్నా పెద్దా ఆల్ బుఖారాతో పలు వెరైటీస్ రెడీ చేసుకుని లాగించేస్తారు. అయితే ఈ పండ్లకు కొందరు తినడానికి కూడా ఇష్టపడరు. కానీ దీని వల్ల చాలా ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని నిపుణులు చెబుతున్నారు. అవేంటో ఇక్కడ తెలుసుకుందాం. ఈ పండ్లలో ఫైబర్, విటమిన్స్, పొటాషియం, ఐరన్, కాల్షియం, మెగ్నీషియం ఉండి పలు అనారోగ్య సమస్యల నుండి ఉపశమనాన్ని కలిగిస్తాయి. ఈ పండ్లలో ఉండే ఫైబర్ కంటెంట్, మలబద్దకాన్ని తగ్గిస్తుంది. అలాగే జీవక్రియకు సహాయపడడం తో పాటుగా, పేగు ఆరోగ్యానికి మేలు కలిగించి పలు అనారోగ్య సమస్యలు రాకుండా చేస్తాయి. ఆల్ బుఖారా పండ్లు ఆంథోసైనిక్స్ అనే ఫ్రీ రాడికల్స్‌తో పోరాడి క్యాన్సర్ కణాలు ఉత్పత్తి చెందకుండా చేస్తాయి. అలాగే పలు రకాల క్యాన్సర్ల నుంచి రక్షిస్తాయి. ఇందులోని పొటాషియం రక్తపోటు రాకుండా చేస్తుంది. ఆల్ బుఖారా పండ్లలో ఉండే విటమిన్లు కంటిచూపు మెరుగుపరచడంతో పాటుగా రోగనిరోధక శక్తిని పెంచి వర్షాకాలంలో వచ్చే సీజనల్ ఇన్ఫెక్షన్లు రాకుండా కాపాడుతుంది. ప్రస్తుతం ఉన్న బిజీ బిజీ లైఫ్‌లో వర్క్, ఇంట్లో సమస్యల వల్ల ఒత్తిడి గురవుతుంటారు. దీంతో నిత్యం ఏదో ఆలోచిస్తూ చిన్న దానికి టెన్షన్ పడిపోతుంటారు. అలాగే ఎలా సమస్యలను పరిష్కరించుకోవాలని ఆందోళన చెందుతూ ఉంటారు. అయితే ఈ పండ్లు క్లోరోజెనిక్ యాసిడ్స్, యాంజియోలైటిక్ లక్షణాలు ఉండటం వల్ల ఒత్తిడి, ఆందోళనను తగ్గిస్తాయి. కాబట్టి ఆల్ బుఖారనే డైట్‌లో చేర్చుకోవడం మంచిది. ముఖ్యంగా రక్తహీనత సమస్యతో బాధపడేవారు ఆల్ బుఖారా పండ్లు తీసుకోవడం వల్ల మంచి ఫలితం ఉంటుంది. అలాగే జుట్టు పెరుగుదలకు దోహదపడుతుంది.

# ఉదయం టిఫిన్ మానేస్తున్నారా..?



ఈ బిజీ లైఫ్‌లో చాలా మంది ఉదయం టిఫిన్ చేయకుండా డ్యూటీకి వెళ్లడం మనం చూస్తున్నాం. మీరు కూడా అదే చేస్తే జాగ్రత్తగా ఉండాలని నిపుణులు సూచిస్తున్నారు. తొందరపడి అల్పాహారాన్ని విస్మరించే మీ అలవాటు మిమ్మల్ని తీవ్రమైన వ్యాధులకు గురి చేస్తుంది. టిఫిన్.. రోగనిరోధక శక్తిని పెంచడమే కాకుండా మీ శక్తి స్థాయిని ఎక్కువగా ఉంచుతుంది. ఇది జీవక్రియను ప్రోత్సహిస్తుంది. ఉదయం పూట చేసే మొదటి భోజనం రోజంతా మిమ్మల్ని శక్తివంతంగా ఉంచుతుంది. దీని లోపం ఏ వ్యక్తినైనా లోపల నుండి బలహీనపరుస్తుంది. దీనివల్ల వ్యాధుల ముప్పు పెరుగుతుంది. అల్పాహారం మానేస్తే ఆరోగ్యానికి ఎంత హాని కలుగుతుందో తెలుసుకుందాం. ఇది మిమ్మల్ని 5 తీవ్రమైన వ్యాధుల బారిన పడేలా చేస్తుంది. అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం. తక్కువ తింటే ఊబకాయం తగ్గుతుందని చాలా మంది అనుకుంటారు. దీని కోసం కొందరు ఉదయం అల్పాహారం మానేస్తున్నారు. మీరు కూడా అదే చేస్తుంటే అది మీకు హానికరం. ఉదయం అల్పాహారం తీసుకోకపోవడం వల్ల ఊబకాయం పెరుగుతుంది. దీనికి కారణం మధ్యాహ్న భోజనంలో అతిగా తినడం, దీని కారణంగా వ్యక్తి బరువు పెరుగుతాడు. డయాబెటిస్‌కు బ్రేక్‌ఫాస్ట్ స్కిప్పింగ్ కారణాల వల్ల అల్పాహారం తీసుకోని వ్యక్తులకు మధుమేహం వచ్చే ప్రమాదం కూడా చాలా రెట్లు పెరుగుతుంది. వీరికి టైప్ 2 డయాబెటిస్ వచ్చే ప్రమాదం ఎక్కువ. దీన్ని నివారించడానికి అల్పాహారం తప్పకుండా తీసుకోవాలి. ఉదయం పూట అల్పాహారాన్ని నిర్లక్ష్యం చేయడం వల్ల శరీరానికి కావాల్సిన పోషకాలు అందవు. దీని వల్ల ఎనర్జీ లెవెల్ తగ్గిపోతుంది. దీని వల్ల అలసటగానూ, బలహీనంగానూ అనిపిస్తుంది. ఆకలి కారణంగా మానసిక స్థితి కూడా చెడుగా ఉంటుంది. ఉదయం అల్పాహారం తీసుకోకపోవడం వల్ల రక్తపోటు పెరుగుతుంది. ఇది గుండె సంబంధిత వ్యాధుల ప్రమాదాన్ని పెంచుతుంది.

## అతను వీడియో కాల్ లో బట్టలు విప్పమన్నాడు



ఇండస్ట్రీలో క్యాస్టింగ్ కౌచ్ ను ఎదుర్కోకుండా బయటపడిన ఒక్క హీరోయిన్ లేదు అంటే అతిశయోక్తి కాదు. కొత్తగా ఇండస్ట్రీకి వచ్చినవారైనా.. స్టార్ హీరోయిన్లు అయినా ఏదో ఒక సమయంలో ఇలాంటి పరిస్థితిని ఎదుర్కొన్నవారే. స్టార్ హీరో సరసన నటించే ఛాన్స్ కావాలంటే కమిట్ మెంట్ ఇవ్వాలి. మొదటి హీరోయిన్ గా ఛాన్స్ కావాలలంటే నిర్మాత రూమ్ కి వెళ్లాలి. అందంగా చుపించాలంటే సినిమాటోగ్రాఫర్ దగ్గరకు వెళ్లాలి.. అసలు ఇండస్ట్రీలో అవకాశం రావాలన్నా రూమ్ కి వెళ్ళాలి. ఇక్కడితో ఆగాయా అంటే లేదు. లైంగిక వేధింపులు.. షూటింగ్స్ లో, ఆడిషన్స్ లో ప్రెస్ మీట్ లలో ఇలా ఎక్కడా ఆడదానికి భద్రత లేదు. ఇది కేవలం ఇండస్ట్రీకి వచ్చే కొత్తవారికే కాదు. నట వారసురాళ్లకు కూడా తప్పడం లేదు. బాలీవుడ్ స్టార్ కమెడియన్ జానీ లివర్ కుమార్తె జామీ లివర్ సైతం క్యాస్టింగ్ కౌచ్ ఇబ్బందులను ఎదుర్కొన్నట్లు చెప్పడం ప్రస్తుతం సెన్సేషన్ గా మారింది. తండ్రి బాటలోనే కామెడీ నటిగా తనకంటూ ఒక ప్రత్యేకమైన గుర్తింపును తెచ్చుకుంది జామీ. తెలుగులో ఆమె ఆ ఒక్కటి అడక్కు అనే సినిమాలో నటించింది. నరేష్, ఫరియా జంటగా నటించిన ఈ చిత్రంలో నరేష్ కు వదినగా ఆమె నవ్వులు పూయించింది. ప్రస్తుతం బాలీవుడ్ లో వరుస సినిమాలతో బిజీగా ఉన్న జామీ తాజాగా ఒక ఇంటర్వ్యూలో తాన్ క్యాస్టింగ్ కౌచ్ సంఘటనను బయటపెట్టింది. ‘ కెరీర్ ప్రారంభంలో నాకు మేనేజర్ అంటూ ఎవరూ ఉండేవారు కాదు. ఎవరు ఆడిషన్ కు పిలవాలన్నా నాకే ఫోన్ వచ్చేది. ఒకసారి ఒక ఇంటెర్నేషనల్ సినిమాలో ఛాన్స్ అని ఒక వ్యక్తి వీడియో కాల్ చేశాడు. నేను కూడా కథ బాగా అర్ధం కావాలని ఇలా ఎదురెదురు కూర్చొని మాట్లాడతాడేమో అని అలాగే ఉండిపోయాను. అతని ముఖం నాకు కనిపించడం లేదు. నన్ను మాత్రం అతను చూస్తున్నట్లు చెప్పాడు. కథ మొత్తం వివరిస్తూ.. చాలా మంచి పాత్ర. కామెడీతో పాటు చాలా బోల్డ్ గా ఉంటుంది అని చెప్పాడు. ఆ తరువాత నీ ముందు ఒక 50 ఏళ్ల వ్యక్తి ఉన్నట్లు ఊహించుకో.. నెమ్మదిగా బట్టలు విప్పు అన్నాడు. నేను షాక్ అయ్యా. వీడియో కాల్ లో ఇలాంటివి నాకు సౌకర్యంగా ఉండవు. బోల్డ్ పాత్ర అయితే నేను సీన్ లో చేస్తాను అని చెప్పాను. అతను వినకుండా ఇది చాలా పెద్ద ప్రాజెక్ట్. ఆ పాత్రకు నువ్వు సెట్ అవుతావో లేదో చూడాలి కదా. పర్లేదు బట్టలు విప్పు అన్నాడు. వెంటనే నేను నాకు ఇలా చేయడం సౌకర్యంగా లేదు అని టక్కున కాల్ కట్ చేశాను. అప్పటి వరకు నాకు క్యాస్టింగ్ కౌచ్ అంటే ఏంటో తెలియదు. ఇండస్ట్రీలో నా తండ్రి ఉండడం అదృష్టం. అప్పటివరకు ఇలాంటి ఇబ్బందులు ఉంటాయన్న మాటే కానీ, నెప్పుడు అనుభవించలేదు. ఇక నా వరకు వచ్చాక తెలిసింది’ అని చెప్పుకొచ్చింది. ప్రస్తుతం జామీ వ్యాఖ్యలు నెట్టింట వైరల్ గా మారాయి. ఇక జామీ వ్యాఖ్యలు విన్న నెటిజన్స్.. బయటవారికే కాదు .. స్టార్ వారసులకు కూడా క్యాస్టింగ్ కౌచ్ ఇబ్బందులు ఉంటాయా.. ఆశ్చర్యంగా ఉందే అని కామెంట్స్ పెడుతున్నారు.

## హీరో ఆరడుగులున్నా డోంట్‌కేర్..



ఎత్తు అనేది పెద్ద సమస్యేం కాదు. అదే సమస్య అనుకుంటే రష్మిక నేషనల్ క్రష్ అయ్యేదా..? నిత్యామీనన్ ఇంతమందికి అభిమాన నటిగా ఎదిగేదా..?’ అంటూ అంతెత్తు లేచించి తమిళ అందం ఇవానా. రీసెంట్‌గా ఓ ఇంటర్వ్యూలో ‘మన హీరోల్లో ఎక్కువమంది టాల్ బాయ్సే కదా..! మీరేమో షార్ట్.. ఇబ్బంది కాదా..? అని ఓ విలేకరి అడగ్గా ఆమె పై విధంగా స్పందించారు. ఇంకా చెబుతూ ‘హీరో ఎంత హైట్ ఉన్నా మేనేజ్ చేయగల కెపాసిటీ నాకుంది. నటికి టాలెంట్ ముఖ్యం. హావభావాలతో, అందంతో మెప్పించడం ముఖ్యం. తెరపై ఎత్తును ఎవరూ చూడరు. ఎవర్ని ఎలా చూపించాలనేది డీవోపి చేతిలో ఉంటుంది. ఇప్పుడున్న టెక్నాలజీకి నన్ను హైట్‌గా చూపించడం పెద్ద పనేం కాదు. ఆరడుగుల హీరో పక్కన కూడా నటించి మెప్పించగల సామర్థ్యం నాకుంది.’ అంటూ చెప్పుకొచ్చింది ఇవానా. ‘లవ్‌టుడే’ సినిమాతో తెలుగులోనూ గుర్తింపు తెచ్చుకున్న ఈ అందాలభామ.. రీసెంట్‌గా ‘సింగిల్’ సినిమాతో తెలుగులో నేరుగా విజయాన్ని అందుకుంది. ప్రస్తుతం త్రినాథరావు నక్కిన సినిమాలో కథానాయికగా ఇవానా ఎంపికైనట్టు వార్తలొస్తున్నాయి.

## కోట శ్రీనివాసరావు హీరోగా సినిమాల్లోకి రావాలని అనుకున్నారు



**-మాజీ ఎమ్మెల్యే సాధినేని ఆసక్తికర వ్యాఖ్యలు..**


విలక్షణ నటుడు కోట శ్రీనివాసరావు గురించి ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట మాజీ ఎమ్మెల్యే, బీజేపీ నాయకుడు సామినేని ఉదయభాను ఆసక్తికర విషయాలను తెలియజేశారు. కోట హీరోగా సినిమాల్లోకి రావాలని అనుకున్నారని.. కానీ అప్పటికే ఆయన 40 ఏళ్లకు దగ్గరకు రావడంతో హీరో అవ్వడం కుదరలేదని చెప్పారు. అందుకే ప్రాణం ఖరీదు సినిమాలో చిన్న పాత్రతో సినిమాల్లోకి ఎంట్రీ ఇచ్చారని అన్నారు. విజయవాడలోని హోటల్ ఐలాపురంలో ఏర్పాటు చేసిన కోట శ్రీనివాసరావు సంతాప సభలో ఆయన ఈ విషయాలను పంచుకున్నారు. కోట శ్రీనివాసరావు 1978లో సినీ ఇండస్ట్రీలోకి ప్రవేశించి.. సుమారు 40 ఏళ్ల కెరీర్‌లో చలన చిత్ర రంగంలో మరిచిపోలేని వ్యక్తిగా ఎదిగారని సామినేని ఉదయభాను కొనియాడారు. కోట శ్రీనివాసరావు హీరోగా రావాలని అనుకున్నారని.. కానీ అప్పటికే 40 ఏళ్లకు వచ్చేశారని చెప్పారు. కాబట్టే 1978లో ప్రాణం ఖరీదు సినిమాతో చిన్న పాత్రలో వెండితెర మీద కనిపించారని అన్నారు. తెలుగులోనే కాకుండా హిందీ, తమిళం, మలయాళం, కన్నడ ఐదు భాషల్లో దాదాపు 750 సినిమాల్లో నటించారని అన్నారు. కోట జీవితంలో మరిచిపోలేని సంఘటన ఏదైనా జరిగిందంటే.. అది ఆయన కుమారుడిని కోల్పోవడమే అని అన్నారు. పలుమార్లు ఆయన చాలామందితో చర్చించిన విషయం ఏమైనా ఉందంటే.. అది తన కుమారుడి అకాల మరణం గురించేనని తెలిపారు. ఇక ఏపీ బీజేపీ చీఫ్ పీవీఎన్ మాధవ్ మాట్లాడుతూ.. కోట శ్రీనివాసరావు బహుముఖ ప్రజ్ఞాశాలి అని కొనియాడారు. బీజేపీ సిద్ధాంతాలను చాటిచెప్పి.. పాటించిన వ్యక్తి కోట అని అన్నారు. తెలుగువారిని, తెలుగు సినిమాను కాపాడటానికి ఆయన ఎప్పుడూ ముందు ఉండేవారని అన్నారు. తాను నమ్ముకున్న కలమా తల్లిని, చలన చిత్ర రంగాన్ని ముందుకు తీసుకెళ్లిన వ్యక్తి అని అన్నారు. కోట ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

## చాంబర్ ఎన్నికల కోసం పోరాటం



షెడ్యూల్ ప్రకారం తెలుగు ఫిల్మ్ చాంబర్ ఎన్నికలు నిర్వహించాలని, లేని పక్షంలో పోరాటం చేస్తామని పలువురు నిర్మాతలు అల్టిమేటం ఇచ్చారు. శుక్రవారం హైదరాబాద్ ఫిల్మ్ ఛాంబర్ కార్యాలయంలో దర్శక నిర్మాత ప్రతాని రామకృష్ణగౌడ్ ఆధ్వర్యంలో కొందరు నిర్మాతలు మీడియా సమావేశం నిర్వహించారు. ఇందులో నిర్మాతలు కేఎస్ రామారావు, అశోక్‌కుమార్, బసిరెడ్డి, మోహన్‌గౌడ్, విజయేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేఎస్ రామారావు మాట్లాడుతూ..ఫిల్మ్ ఛాంబర్‌కు 50ఏళ్ల చరిత్ర ఉందని, అసోసియేషన్ గౌరవాన్ని కాపాడాలని, షెడ్యూల్ ప్రకారం ఎన్నికలు నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. ఎంతో చరిత్ర ఉన్న ఫిల్మ్ ఛాంబర్‌లో నిరంకుశత్వం తగదని, వెంటనే ఎన్నికలు జరిగేలా చూడాలని ప్రతాని రామకృష్ణగౌడ్ డిమాండ్ చేశారు. ఈ నెల 30తో ఇప్పుడున్న కమిటీ గడువు ముగుస్తుందని, షెడ్యూల్ ప్రకారం ఎన్నికలు నిర్వహించకుంటే తామందరం రేపటి నుంచి ఇక్కడే కూర్చుంటామని నిర్మాత అశోక్ కుమార్ అన్నారు. ఎన్నికలు వాయిదా వేయడం నిబంధనలకు విరుద్ధమని, కొందరు స్వార్థంతో ఇలాంటి నిర్ణయాలు తీసుకుంటున్నారని, తప్పకుండా ఎన్నికలు నిర్వహించి తీరాల్సిందేనని విజయేందర్ రెడ్డి పేర్కొన్నారు.

## ప్రత్యేక గీతంతో విశ్వంభర పూర్తి





అగ్ర కథానాయకుడు చిరంజీవి నటిస్తున్న సోషియో ఫాంటసీ చిత్రం ‘విశ్వంభర’ చిత్రీకరణ పూర్తి చేసుకుంది. చిరంజీవి, బాలీవుడ్ నాయిక మౌనిరాయ్‌లపై తెరకెక్కించిన ప్రత్యేకగీతంతో షూటింగ్ కంప్లీట్ చేశామని మేకర్స్ తెలిపారు. వశిష్ట దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని యూవీ క్రియేషన్స్ పతాకంపై విక్రమ్, వంశీ, ప్రమోద్ నిర్మిస్తున్నారు. ఈ స్పెషల్‌సాంగ్‌కు భీమ్స్ సిసిరోలియో స్వరాల్ని సమకూర్చగా కాసర్ల శ్యామ్ రచించారు. గణేష్ ఆచార్య నృత్యరీతుల్ని అందించిన ఈ పాటను వందమంది డ్యాన్సర్లతో గ్రాండ్‌గా తెరకెక్కించామని, చిరంజీవి తన సిగ్నేచర్ స్టెప్స్‌తో అదరగొట్టారని చిత్రబృందం పేర్కొంది. బ్రహ్మదేవుడు ఉండే సత్యలోకం నేపథ్య కథాంశంతో ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నట్లు ఇటీవల ఓ ఇంటర్వ్యూలో దర్శకుడు వశిష్ట పేర్కొన్న విషయం తెలిసిందే. త్రిష, ఆషికా రంగనాథ్ కథానాయికలుగా నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: ఎం.ఎం.కీరవాణి, భీమ్స్ సిసిరోలియో, రచన-దర్శకత్వం: వశిష్ట.

## సుందర్ డబుల్ ధమాకా.. తొలి ఇన్నింగ్స్‌లో ఇంగ్లండ్ ఆధిక్యం



లార్డ్స్‌లో బంతితో మాయ చేసిన వాషింగ్టన్ సుందర్ (2–23) మాంచెస్టర్ టెస్టులోనూ మెరిశాడు. మూడోరోజు లంచ్ తర్వాత ఇంగ్లండ్‌ను గట్టి దెబ్బకొట్టాడు వాషీ. తొలి సెషన్ నుంచి క్రీజులో పాతుకుపోయిన ఓలీ పోప్(71)ను ఔట్ చేసి భారత్‌కు బ్రేకిచ్చాడు. ఆ కాసేపటికే డేంజరస్ హ్యారీ బ్రూక్(3)ను వెనక్కి పంపి ఇంగ్లండ్ స్కోర్ వేగాన్ని తగ్గించాడు. స్వల్ప వ్యవధిలో రెండు కీలక వికెట్లు పడినందున జో రూట్ (83) కెప్టెన్ బెన్ స్టోక్స్(4)లు జాగ్రత్తగా ఆడుతున్నారు. మరో ఎండ్‌లో జడేజా సైతం కట్టుదిట్టంగా బౌలింగ్ చేస్తుండడంతో ఇద్దరూ రన్స్ తీసేందుకు కష్టపడుతున్నారు. ప్రస్తుతానికి ఇంగ్లండ్ 5 పరుగుల ఆధిక్యంలో ఉంది. మాంచెస్టర్ టెస్టులో ఇంగ్లండ్ జట్టు పటిష్ఠ స్థితిలో నిలిచింది. రెండో రోజు బజ్ బాల్ ఆటతో ఓపెనర్లు బెన్ డకెట్(94), జాక్ క్రాలే(84)లు విధ్వంసం సృష్టించగా.. మూడో రోజు మిడిలార్డర్ క్రీజులో పాతుకుపోయారు. జో రూట్ (63 నాటౌట్), ఓలీ పోప్(70 నాటౌట్)లు భారత బౌలర్లను దీటుగా ఎదుర్కొంటూ అర్ధ శతకాలతో చెలరేగారు. పేస్ దళం లో బౌన్స్‌తో ఇబ్బంది పెట్టినా వెరవని ఈ ద్వయం మూడో వికెట్‌కు రన్స్ జోడించింది. లంచ్ సమయానికి ఆతిథ్య జట్టు 2 వికెట్ల నష్టానికి 332 రన్స్ కొట్టింది.

## మైనర్‌పై అత్యాచారం పేసర్ యశ్ దయాళ్‌పై ఎఫ్ఐఆర్




రాయల్ చాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సీబీ) పేసర్ యశ్ దయాళ్‌పై మరో అత్యాచారం కేసు నమోదైంది. ఈమేరకు జైపూర్ పోలీసులు అతడిపై ఎఫ్ఐఆర్ దాఖలు చేశారు. పోలీసులు అందించిన వివరాల మేరకు..యశ్ దయాళ్ తొలిసారి 2023లో 17 ఏళ్ల బాలికపై అత్యాచారం చేశాడు. క్రికెటర్‌గా ఎదిగేందుకు సాయం చేస్తాననే సాకుతో దయాళ్ పలుమార్లు ఆమెపై అత్యాచారానికి పాల్పడ్డాడట. ఈమేరకు బాలిక చేసిన ఫిర్యాదుతో భారత న్యాయ సంహితలోని సెక్షన్ 64తోపాటు, పోక్సో చట్టం కింద 27 ఏళ్ల యశ్ దయాళ్‌పై కేసు నమోదు చేసినట్టు తెలిపారు. కాగా దయాళ్‌పై అత్యాచారం కేసు నమోదు కావడం ఇది రెండోసారి. యూపీకి చెందిన ఓ మహిళను పెళ్లి చేసుకుంటానని ఐదేళ్లపాటు ఆమెతో సహజీవనం చేసి మోసం చేసిన కేసులో పోలీసులు అతడిపై కేసు నమోదు చేశారు.

## చెక్ చెప్పేదెవరో నేటి నుంచి మహిళల చెస్ ప్రపంచ కప్‌ఫైనల్



విశ్వ చెస్‌లో భారత్ ఆధిపత్యానికి తాజా నిదర్శనం..మహిళల వరల్డ్ కప్ ఫైనల్. శనివారం ఆరంభమయ్యే రెండు రోజుల తుదిపోరులో భారత్‌కుచెందిన కోనేరు హంపి, దివ్యా దేశ్‌ముఖ్ అమీతుమీ తేల్చుకోనున్నారు. 38 ఏళ్ల హంపి డిఫెండింగ్ వరల్డ్ ర్యాపిడ్ చాంపియన్ కాగా, 19 ఏళ్ల దివ్య వర్ధమాన సంచలనం. వరల్డ్ నెం. 5 హంపి, 18వ ర్యాంకర్ దివ్యా దేశ్‌ముఖ్ సెమీఫైనల్స్‌లో చైనా స్టార్లకు షాకివ్వడం విశేషం. ప్రపంచ కప్‌లో ఇద్దరు భారత క్రీడాకారిణులు ఫైనల్‌కు చేరడం చరిత్ర. టైటిల్ ఫైట్‌కు చేరడం ద్వారా గ్రాండ్‌మాస్టర్ హంపి, ఇంటర్నేషనల్ మాస్టర్ దివ్య ప్రతిష్ఠాత్మక క్యాండిడేట్స్ టోర్నమెంట్‌కు క్వాలిఫై అయ్యారు. క్యాండిడేట్స్ టోర్నీ ద్వారా ప్రపంచ చాంపియన్ జు వెన్‌జున్‌తో టైటిల్‌కోసం తలపడే క్రీడాకారిణిని నిర్ణయిస్తారు. ఇక..వరల్డ్ కప్ ఫైనల్లో శనివారం జరిగే క్లాసికల్ ఫార్మాట్ మొదటి గేమ్‌లో హంపి, దివ్య తలపడతారు. ఇరువురి మధ్య ఆదివారం రెండో గేమ్ జరగనుంది. ఒకవేళ రెండు గేముల్లో విజేత తేలకపోతే..సోమవారం టైబ్రేకర్ నిర్వహిస్తారు. మరి ఈ ఆసక్తికర అంతిమ సమరంలో అనుభవజ్ఞురాలైన హంపి విజేతగా నిలుస్తుందా లేక దివ్య సంచలనం సృష్టిస్తుందా? ఎవరు నెగ్గినా వరల్డ్ కప్‌లో స్వర్ణ, రజత పతకాలు భారత్‌కే దక్కనున్నాయి.

# నాలుగో టెస్టులో ఇంగ్లండ్‌దే ఆధిపత్యం..!



భారత్‌తో నాలుగో టెస్టులో వరుసగా మూడో రోజూ ఇంగ్లండ్‌దే ఆధిపత్యం సాగింది. వరల్డ్ నెంబర్‌వన్ జో రూట్ (150) మరోసారి తన అత్యుత్తమ ఆటతీరుతో అదరగొట్టాడు. అతడికి జతగా కెప్టెన్ బెన్ స్టోక్స్ (77 బ్యాటింగ్), పోప్ (71) అర్ధసెంచరీలతో రాణించగా, ప్రస్తుతం ఆతిథ్య జట్టు 186 పరుగుల భారీ ఆధిక్యంతో దూసుకెళుతోంది. భారత బౌలర్లు ఎప్పటిలాగే నిరాశపర్చడంతో శుక్రవారం ఆట ముగిసే సమయానికి ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్‌లో 135 ఓవర్లలో 544/7 స్కోరుతో నిలిచింది. క్రీజులో స్టోక్స్‌తో పాటు డాసన్ (21 బ్యాటింగ్) ఉన్నాడు. ఇద్దరూ బ్యాటర్లే కావడంతో నాలుగో రోజు వీలైనంత వేగంగా ఆడి తమ ఆధిక్యాన్ని పెంచాలనే భావనలో ఉన్నారు. జడేజా, సుందర్‌లకు రెండేసి వికెట్లు దక్కాయి.వికెట్ కోల్పోకుండా.. : 225/2 ఓవర్‌నైట్ స్కోరుతో ఇంగ్లండ్ మూడో రోజు ఆటను ఆరంభించగా.. రూట్, పోప్ తొలి సెషన్‌లో పూర్తి ఆధిపత్యం చూపారు. భారత బౌలర్లు ఈ జోడీని విడదీయడంలో విఫలమయ్యారు. పసలేని బౌలింగ్‌తో నిరాశపర్చారు. దీంతో ఇద్దరు బ్యాటర్లు తమ అర్ధసెంచరీలను పూర్తి చేసుకున్నారు. బుమ్రా సైతం ఎలాంటి ప్రభావం చూపకపోగా.. అతడి ఓవర్లలో సులువుగా పరుగులు రాబట్టారు. పోప్ 48 రన్స్ దగ్గర ఉన్నప్పుడు అన్షుల్ ఓవర్‌లో ఇచ్చిన క్లిష్టమైన క్యాచ్‌ను కీపర్ జురెల్ అందుకోలేకపోయాడు. మొత్తంగా ఈ సెషన్‌లో 107 పరుగులు రాబట్టిన ఇంగ్లండ్ లంచ్ విరామానికి వెళ్లింది.రూట్ శతకం : వికెట్ కోసం నిరీక్షిస్తున్న భారత్‌కు సెషన్ ఆరంభంలోనే ఆ అవకాశం దక్కింది. పాత బంతితో స్పిన్నర్ సుందర్ చక్కటి టర్న్ రాబట్టి ముందుగా పోప్‌ను అవుట్ చేశాడు. దీంతో మూడో వికెట్‌కు 144 పరుగుల భారీ భాగస్వామ్యం ముగిసింది. కాసేపటికే హ్యారీ బ్రూక్ (3) సుందర్ ఓవర్‌లో ముందుకు వచ్చి స్టంపౌట్ కావడంతో భారత్ పైచేయి సాధించినట్టు కనిపించింది. ఈ దశలో గిల్ కొత్త బంతి తీసుకోకుండా స్పిన్నర్లతోనే ఓవర్లు వేయించాడు. కానీ రూట్‌తో జత కట్టిన కెప్టెన్ స్టోక్స్ భారత్ సంబరాలకు చెక్ పెట్టాడు. ఓవైపు అన్షుల్ ఓవర్‌లో ఫోర్‌తో రూట్ శతకం పూర్తి చేశాడు. అటు 91వ ఓవర్ మధ్యలో రెండో కొత్త బంతిని తీసుకున్నా పేసర్లు ఎలాంటి ఒత్తిడి తేలేకపోయారు. సెషన్‌లో 101 పరుగులు సాధించిన ఇంగ్లండ్ జట్టు.. ఇన్నింగ్స్ 100వ ఓవర్‌లోనే స్కోరును 400 దాటించింది. ఇక డ్రింక్స్ విరామంలో వాష్‌రూమ్‌కు వెళ్లిన బుమ్రా ఐదు ఓవర్ల తర్వాత మైదానంలోకి వచ్చాడు. అయితే తను మెట్ల మీద నుంచి జారి పడినందుకే సమయం తీసుకున్నాడని వ్యాఖ్యాత నాసిర్ హుసేన్ తెలిపాడు.చివర్లో ఊరట : ఆఖరి సెషన్ చివర్లో భారత బౌలర్లు మూడు వికెట్లు తీయగలిగారు. కానీ ఆరంభంలో రూట్, స్టోక్స్ అవలీలగా బంతులను ఎదుర్కొంటూ అడపాదడపా ఫోర్లతో తమ ఆధిక్యాన్ని పెంచుకుంటూ వెళ్లారు. ఈక్రమంలో స్టోక్స్ 15 ఇన్నింగ్స్ తర్వాత భారత్‌పై అర్ధసెంచరీ పూర్తి చేశాడు. అయితే తొడ కండరాలు పట్టేయడంతో 116వ ఓవర్ ముగిశాక తను రిటైర్డ్ హర్ట్‌గా వెనుదిరిగాడు. అప్పటికి రూట్‌తో కలిసి ఐదో వికెట్‌కు 142 పరుగులు జత చేయడం విశేషం. అలాగే డ్రింక్స్ తర్వాత భారత్‌కు కాస్త కలిసివచ్చింది. క్రీజులో పాతుకుపోయిన రూట్‌ను జడేజా అవుట్ చేయగా.. స్వల్ప వ్యవధిలో స్మిత్ (9)ను బుమ్రా, వోక్స్ (4)ను సిరాజ్ వెనక్కిపంపారు. ఈ దశలో స్టోక్స్ తిరిగి బ్యాటింగ్‌కు రాగా, డాసన్‌తో కలిసి వికెట్ కోల్పోకుండా రోజును ముగించాడు.

## హెచ్‌సీఏ కార్యదర్శి దేవరాజ్ అరెస్ట్.. పుణెలో సీఐడీ పోలీసుల అదుపులోకి




హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్(హెచ్‌సీఏ) ఫోర్జరీ కేసులో మరో కీలక మలుపు. కేసు నమోదనప్పటీ నుంచి అజ్ఞాతంలోకి వెళ్లిన ఏ–2, హెచ్‌సీఏ కార్యదర్శి దేవరాజ్ రామచందర్‌ను సీఐడీ పోలీసులు శుక్రవారం పుణెలో అరెస్ట్ చేశారు. స్థానికంగా ఓ త్రీ స్టార్ హోటల్‌లో బస చేస్తున్నాడన్న పక్కా సమాచారంతో వెళ్లిన పోలీసులు దేవరాజ్‌ను తమ అదుపులోకి తీసుకున్నారు. దాదాపు 36 గంటల పాటు నిర్విరామంగా పనిచేసిన పోలీసు బృందాలు ఎట్టకేలకు సఫలీకృతమయ్యాయి. మల్కాజ్‌గిరి కోర్టులో దేవరాజ్‌ను సీఐడీ హాజరుపరిచింది. ఈ కేసు నమోదైన 9వ తేదీ నుంచి ఏ–2గా ఉన్న దేవరాజ్.. పోలీసులను ఏమారుస్తూ తప్పించుకున్నాడు. సస్పెన్షన్‌కు గురైన ఉప్పల్ సీఐ ఎలక్షన్‌రెడ్డి సమాచారంతో పోలీసుల కండ్లుగప్పి తిరిగాడు. ఈ 17 రోజుల వ్యవధిలో ఏడు రాష్ట్రాలు తిరిగినట్లు తెలిసింది. తొలుత హైదరాబాద్ నుంచి భద్రాచలం, కాకినాడ, వైజాగ్, తిరుపతి, నెల్లూరు, చెన్నై, కాంచీపురం, బెంగళూరు, గోవా, పుణె, ఊటీ, యానాం నగరాల్లో దేవరాజ్ బసచేసినట్లు పోలీసుల విచారణలో తేలింది. దేవరాజ్‌ను తమ అదుపులోకి తీసుకునేందుకు ఆరు ప్రత్యేక బృందాలు..వేర్వేరు రాష్ట్రాల పోలీసుల సమన్వయంతో ముందుకు సాగాయి. ఇదిలా ఉంటే ఫోర్జరీ కేసులో ఏ–1గా ఉన్న అధ్యక్షుడు జగన్‌మోహన్‌రావును కస్టడీ కొనసాగించాలన్న సీఐడీ వేసిన పిటిషన్‌ను మల్కాజిగిరి కోర్టు కొట్టేసింది. సోమవారం పిటిషన్‌ను వాదనలు జరుగనున్నాయి. మరోవైపు ఇదే కేసులో హెచ్‌సీఏ కోశాధికారి శ్రీనివాసరావు, శ్రీచక్ర క్రికెట్ క్లబ్ అధ్యక్షురాలు కవిత, కార్యదర్శి రాజేందర్‌యాదవ్‌కు బెయిల్ మంజూరు అయ్యింది.

Edited, Published & Owned by BHUPATHI SANTHOSH. Printed at PARAHUSHAR PRINTING PUBLICATIONS, H. NO. 1-6-27/2,SRI NAGAR COLONY, MAHABUBABAD, WARANGAL, TELANGANA-506101.Published at Jammikunta, karimnagar,Telangana-505122. EDITOR: BHUPATHI SANTHOSH. Cell: 9247819181 | RNI No: TGTEL/25/A1882,Email:Mana vaartha tg. Daily@gmail.com